# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 364 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 23-12-2025 పేజీలు : 12 వెల రూ.3/




## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది



### - హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సీఎం

హైదరాబాద్,డిసెంబరు 22

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో ఢిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

## జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

- ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
- పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన

వివరాలు2లో



## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..

- రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు
- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- హామీలపై మాయ మాటలు చెబితే ఎలా
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్,డిసెంబరు 22

రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు.

వివరాలు2లో

## కెటిఆర్‌ను ఎలా ఫుట్‌బాల్ ఆడాలో రేవంత్‌కు తెలుసు

- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క

2



## తెలంగాణ పంచాయితీలు దేశానికి ఆదర్శం

- ఆ ఘనత తొలి సిఎం కెసిఆర్‌దే
- నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం
- కార్యక్రమంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్య

2



## గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

- అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు ఇమేజ్
- సమ్మిట్ ద్వారా 5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు
- ఎంఓయూలపై కెసిఆర్ చులకనగా మాట్లాడితే ఎలా
- మీ హయాంలో ఎంవోయూలపై పెట్టుబడులే లేవు
- కెసిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు



వివరాలు2లో

## రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష

- ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్

2



## రాయలసీమను రతనాల సమీ చేస్తానని అనలేదా?

- నీటి హక్కులపై దోబూచిలాడిందే కెసిఆర్
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,డిసెంబరు 22

బీఆర్ఎస్ బలహీనమైందని కేసీఆర్‌కు అర్థమైందని.. పార్టీని కాపాడుకోవడానికే మాజీ సీఎం బయటకు వచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్‌తో లాభం లేదని తెలుసుకున్నాడని ఎద్దేవా చేశారు. సోమవారం నాడు మాట్లాడుతూ... కొడుకు, అల్లుడు వల్ల పార్టీ దిగజారుతోందని కేసీఆర్ భావించారని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదనేది అబద్ధమన్నారు. కేసీఆర్ ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేశారని విమర్శించారు.

వివరాలు2లో





## విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు...

క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. క్రైస్తవులకు సంక్షేమం, ఆర్థిక చేయూత అందించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సాయంత్రం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. క్రిస్మస్ కేట్ కట్ చేసి మత పెద్దలకు తినిపించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించారు.

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్‌ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు



పెద్దపల్లి,డిసెంబర్ 22

:కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు.

వివరాలు2లో

# రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష

భువనేశ్వర్,డిసెంబర్: ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమాదపాలి రన్‌వేను కేటాయించారు. డెస్కులు, మ్యాట్లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం.వివరాల ప్రకారం.. సంబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబీఏ, ఎంసిఏ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమా, ఐటిఐ శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్యర్థులను ఉదయం 6.00గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9.00 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి. ముగ్గురు అదనపు సూపరింటెండెంట్లు, 24మంది ఇన్స్పెక్టర్లు, 86మంది సబ్ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు వందమందికి పైగా హోమ్ గార్డులు, ట్రాఫిక్ సిబ్బంది అభ్యర్థులను పర్యవేక్షించారు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగ సమస్యకు ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందని మండిపడ్డాయి.

# తెలంగాణ పంచాయితీలు దేశానికి ఆదర్శం



సూర్యాపేట,డిసెంబర్: తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో వివక్షతో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూపురేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గం లోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లలోనే అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని.. మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణ ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు

# జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

హైదరాబాద్,డిసెంబర్ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# కెటిఆర్‌ను ఎలా ఫుట్‌బాల్ ఆడాలో రేవంత్‌కు తెలుసు

హైదరాబాద్,డిసెంబరు 22 ఫుట్ బాల్ ఆడుకోవడం సిఎం రేవంత్‌కు బాగా తెలుసని, కెటిఆర్‌ను ఎలా ఫుట్ బాల్ ఆడుకోవాలో అలా ఆడుకుంటాడని కెటిఆర్‌ను ఉద్దేశించి మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను ఫుట్‌బాల్ ఆడుకుంటామన్న కెటిఆర్ వ్యాఖ్యలపై సీతక్క ఘాటుగా స్పంఇంచారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎప్పుడో బీఆర్‌ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్‌బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు. అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ÷ర్ అయ్యారు. ప్రజలు బీఆర్‌ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో తాము పాజిటివ్ దృక్పథంతో ఉంటామని స్పష్టం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఫుట్‌బాల్ ఆడుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# రెచ్చగొట్టే ప్రసంగాలతో మావో ఐడియాలజీ ప్రచారం

## - గాదె ఇన్నియ్యపై రిమాండ్ రిపోర్టు

హైదరాబాద్,డిసెంబరు 22 :మాజీ మావోయిస్ట్, సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యపై నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఎన్ఐఏ అధికారులు తాజాగా ఆయనను అరెస్ట్ చేశారు. ఇన్నయ్య రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు బయటపడ్డాయి. రిమాండ్ రిపోర్టులో ఏముందంటే.. 'అక్టోబర్ 18వ దేశ భద్రతకు హాని కలిగించేలా గాదే ఇన్నయ్య వ్యాఖ్యలు చేశాడు. వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య తీవ్ర వాఖ్యలు చేశాడు. వికల్ప్ అంత్యక్రియలకు 200 మంది హాజరయ్యారు. అంత్యక్రియల వద్ద అమరుల బంధుమిత్రుల సంఘం పేరుతో బహిరంగ సభ ఏర్పాటైంది. ఈ సభలో విద్వేషాలు రెచ్చగొట్టి మావోయిస్టు ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని గాదె ఇన్నయ్య పిలుపునిచ్చాడు. దేశంలో కుట్రలు చేసి భద్రతకు హాని కలిగించాలని తీవ్రవాఖ్యలు చేశాడు. దేశంలో అనేక చోట్ల విధ్వంసాలకు పాల్పడాలని కుట్రపన్నాడు. నవంబర్ 24న కేసు నమోదైంది. సీపీఐ మావోయిస్టు పార్టీకి మద్దతు తెలపడంతో పాటు వారి భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తానని ప్రసంగించాడు. ప్రజలను విద్వేషాల వైపు రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడు. గాదె ఇన్నయ్యకు అనేకమంది మావోయిస్టులతో సంబంధాలు కలిగి ఉన్నాయి. మావోయిస్టు రిక్రూట్మెంట్‌తో పాటు పార్టీకి ఫండింగ్ కూడా చేశాడు. ఇలాంటి వ్యక్తులు బయట ఉంటే ప్రమాదకరం' అని ఉంది.మావోయిస్టు నేత హిడ్మా ఎన్ కౌంటర్ తర్వాత గాదె ఇన్నయ్య ఛత్తీష్‌గడ్ వెళ్లారు. హిడ్మా తల్లిని కలిశారు. అక్కడున్న నేషనల్, స్టేట్ మీడియాతో పాటు యూట్యూబ్ ఛానళ్లతో హిడ్మా మరణంపై ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. ఈ సమయంలోనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా మాట్లాడారు. అమిత్ షా తీరును తప్పుబట్టారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై ఎన్ఐఏ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే చాలా సార్లు నోటీసులు పంపింది. తాజాగా, మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఇన్నయ్యపై కేసు నమోదు చేసింది.

# రాచకొండ పరిధిలో పెరిగిన నేరాలు

## - గణాంకాలు వివరించిన కమిషనర్

హైదరాబాద్,డిసెంబరు 22((తెలంగాణ ఎక్స్‌ప్రెస్):రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు పెరిగాయి. 2024లో 28,626 కేసులు నమోదు కాగా.. 2025లో ఈ సంఖ్య 33,040కు పెరిగింది. మహిళలపైనా గత ఏడాదితో పోలిస్తే 4 శాతం అధికంగా నేరాలు నమోదయ్యాయి.కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 21,056 కేసులను పరిష్కరించాం అని కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. 12 కేసుల్లో దోషులకు 20 ఏళ్ల జైలుశిక్ష పడేలా దర్యాప్తు చేశాం. అడ్డగూడూరు పీఎస్ పరిధిలో జరిగిన హత్య కేసులో 17 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై 3,734 కేసులు నమోదు చేశాం. 6,188 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశాం. సైబర్ క్రైమ్ బాధితులకు రూ.40.10 కోట్లను రిఫండ్ చేశాం. డ్రగ్స్ రవాణా చేస్తున్న 495 మందిని అరెస్టు చేసి.. రూ.20 కోట్లు విలువ చేసే మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాం. ఇందులో తెలంగాణకు చెందిన వారు 322 మంది, ఇతర రాష్ట్రాల వారు 172 మంది, ఒక విదేశీయుడు ఉన్నారు. కమిషనరేట్ పరిధిలో 227 ఎన్డీపీఎస్ అనుమానిత షీట్లను తెరిచాం. నాన్‌బెయిలబుల్ వారెంట్ ఫ్రీ కమిషనరేట్‌గా రాచకొండను తీర్చిదిద్దాం అని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.కేసుల వివరాల్లోకి వెళితే.. 579 కిడ్నాప్ కేసులు, 1224 పోక్సో కేసులు, దోపిడి కేసులు 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీలు 589, వాహనాల చోరీలు 876, సాధారణ చోరీలు 1,161, హత్యలు 73, అత్యాచారాలు 330, వరకట్నం మరణాలు 12, గృహ హింస కేసులు 782 నమోదైనట్లు వివరించారు,.

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

హైదరాబాద్,డిసెంబర్22 తెలంగాణ వేదికగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను పెంచిందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సమ్మిట్ విజయంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేనట్లు ఆయన మాటలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు. ఈ సమ్మిట్ ద్వారా 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు జరిగాయని, వీటిని కేసీఆర్ చాలా తేలికగా మాట్లాడటం తగదని శ్రీధర్ బాబు అన్నారు. 'కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి, కానీ అన్నీ కార్యరూపం దాల్చలేదు. మేము వాటి గురించి ఎప్పుడూ రచ్చ చేయలేదు. ఇప్పుడు మేము కుదుర్చుకున్న ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు పక్కాగా ఫాలో-అప్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్షంగా, మరో 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ త్వరలోనే ప్రపంచానికే 'జీసీసీ క్యాపిటల్' కాబోతోందని మంత్రి ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి తీసుకువచ్చామని వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ తయారీ రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ప్రపంచానికి అవసరమైన మూడు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయని గుర్తుచేశారు. వ్యాపార సంస్కరణల అమలులో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ అవార్డు అందుకోవడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ బీఆర్ఎస్ పేటెంట్ అని చెప్పుకోవడంపై మంత్రి స్పందిస్తూ.. రక్షణ రంగంలో అలాగే ఐటీ , మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అసంపూర్తిగా ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించారు. పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుండి 30 కోట్ల నిధులు తెచ్చింది మేమని వివరించారు. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. మీరు హైప్ లో ఉన్నారు.. మేము ప్రజల్లో హోప్ క్రియేట్ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' కల్చర్‌ను రద్దు చేశామని, అందరినీ కలుపుకుని పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కేవలం పరిశ్రమలు తేవడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి దక్కేలా ఐటీఐ లను ఏటీసీ లుగా మార్చామని మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం కొత్త పాలసీని తీసుకువచ్చామని, పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని నింపుతూ కక్షసాధింపులు లేని పాలనను అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..

మొదటిపేజి తరువాయి

కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసిండ్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పిండ్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి, హైదరాబాద్ శ్రేయస్సు గురించి మాట్లాడితే.. రేవంత్ రెడ్డి అంతా సొల్లు మాట్లాడారని

విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో ఆర్థిక అరాచకత్వం సాగింది' అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కూడా మాజీ మంత్రి మండిపడ్డారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో నువ్వు ఆహ్వానించిన ప్రముఖులే తెలంగాణ ఆర్థిక ప్రగతిని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్బీఐ గవర్నర్ సుబ్బారావు మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ఒకసారి వీడియో పెట్టుకుని చూడాలని సూచించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ అద్భుతమైన ఆర్థిక ప్రగతిని సాధించిందని, మూడు రెట్ల జీఎస్‌డీపీని సాధించిందని, మూడు రెట్ల తలసరి ఆదాయం పెరిగిందని వారు కేసీఆర్ పాలనను మెచ్చుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యేను కొంటూ రూ.50 లక్షలతో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు. రూ.50 కోట్లకు రేవంత్ పీసీసీ పదవి కొనుకున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌కు ఒక స్టాండ్, సిద్ధాంతం, పద్ధతి లేదన్నారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేసిందే కేసీఆర్ అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని ఎద్దేవా చేశారు. నీళ్ళ మంత్రి ఉత్తమ్‌కు సగం సగం నాలెడ్జ్ మాత్రమే ఉందంటూ మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్ చేశారు.

# రాయలసీమను రతనాల సమీా చేస్తానని అనలేదా?

మొదటిపేజి తరువాయి

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదు తాగునీటి కోసమే అని.. సుప్రీం కోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. పదేళ్ల పాటు ఈ ప్రాజెక్టును పక్కన పెట్టారని, దీనికి సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ నీళ్ల విషయంలో అనేక తప్పిదాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను వాడుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బీజేపీ ప్రతి అడుగులో బీఆర్ఎస్ తోడుగా ఉందని ఆరోపించారు. జగన్ దగ్గరకు వెళ్ళి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని కేసీఆర్ అన్నారని.. నీటి హక్కులను సాధించకపోవడంలో వైఫల్యం కేసీఆర్ దే అని వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై ప్రేమ ఉన్నట్టు కేసీఆర్ నటిస్తున్నారని మంత్రి విమర్శలు గుప్పించారు.యూరియాపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. యూరియా కొరతకు కేంద్రమే కారణమన్నారు. సప్లయ్ లేనప్పుడు డిమాండ్ ఎక్కువ అవుతుందని తెలిపారు. ఉన్న యూరియాను సక్రమంగా ఇవ్వాలనుకోవడం తమ తప్పా అని ప్రశ్నించారు. రైతులు లైన్లో ఉండడం చూడలేకనే ప్రత్యామ్నాయ వ్యవస్థ తెస్తున్నామన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఎందుకు తెరిపించలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాలపై అబద్దాలు ఆపాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం నుండి కృష్ణా జలాల పంపకాల వరకు బీఆర్ఎస్ నేతలు అనుసరించిన విధానాలు తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టుగా మారాయని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయిందని, అటువంటి ఘోర తప్పిదాన్ని సమర్థించుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రూ. 1.80 లక్షల కోట్లు అప్పు తెచ్చి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనతేనని, ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని కాగ్ కూడా పేర్కొందని ఆయన గుర్తుచేశారు. ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా వినియోగించుకుంది కేవలం 70 నుండి 80 టీఎంసీల నీరు మాత్రమేనని, కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టు డిజైన్ మార్చారని ఆరోపించారు. కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో కేసీఆర్, హరీశ్ రావు తెలంగాణకు తీరని అన్యాయం చేశారని మంత్రి విమర్శించారు. 2020లో కృష్ణా బోర్డు సమావేశంలో తెలంగాణకు 33 శాతం నీరు సరిపోతుందని బీఆర్ఎస్ నేతలు రాసివ్వడం వల్లే ఇవాళ ట్రిబ్యునల్ ముందు ఏపీ బలమైన వాదన వినిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే తెలంగాణకు 71 శాతం వాటా కావాలని కేంద్రానికి, ట్రిబ్యునల్‌కు స్పష్టంగా తెలియజేశామని ఆయన వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో కూడా ఏపీతో కుమ్మక్కై, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయించుకుని తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును పదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు పూర్తి చేయలేదని మంత్రి నిలదీశారు. కనీసం కాలువల తవ్వకం కూడా చేపట్టకుండా, ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. కక్షతోనే బ్రాహ్మణ వె÷-లలెంల ప్రాజెక్టును పక్కన పెట్టారని, ఎస్సెల్బీసీ, డిండి వంటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని, బీఆర్ఎస్ నేతలు చేసిన అప్పులకు నెలకు రూ. 16 వేల కోట్లు వడ్డీ కట్టాల్సి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే ముందు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అక్రమంగా సంపాదించిన సొమ్మును జేబుల్లో నింపుకున్నారని మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

# కమిాషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు


మొదటిపేజి తరువాయి

గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు.

రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో'

# డ్రైవర్ల నిద్రమత్తు వదిలించేందుకు పోలీసుల వినూత్న చర్యలు





## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో ముమ్మర తనిఖీలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ వారి ఆదేశాల మేరకు అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ప్రధాన రహదారులపై "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని పోలీసులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.

నిద్రమత్తు వదిలించే ప్రయత్నం:

సాధారణంగా తెల్లవారుజామున డ్రైవర్లు నిద్రమత్తులోకి జారడం వల్ల ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన పోలీసులు, ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ల పరిధిలోని నేషనల్ హైవేలపై వెళ్లే లారీలు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు మరియు లగేజీ వాహనాలను నిలిపివేస్తున్నారు. వాహనాలను ఆపిన అనంతరం డ్రైవర్ల ముఖాలను నీళ్లతో కడిగించి, వారు పూర్తిగా స్పృహలో ఉండేలా చూసిన తర్వాతే ముందుకు పంపిస్తున్నారు.

తనిఖీలు మరియు అవగాహన:

ఈ సందర్భంగా పోలీసులు వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. భద్రతా ప్రమాణాలపై డ్రైవర్లకు పలు సూచనలు చేస్తున్నారు:

- అతి వేగంతో వాహనాలను నడపకూడదు.
- రాంగ్ రూట్ (తప్పుడు మార్గం)లో ప్రయాణించడం ప్రమాదకరం.
- పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదు.
- రాత్రి వేళల్లో అలసటగా అనిపిస్తే వాహనాన్ని పక్కకు ఆపి విశ్రాంతి తీసుకోవాలి.

జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల రేటును తగ్గించేందుకు డ్రైవర్లు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.




## బాల్యవివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

బాల్యవివాహాలు సమాజానికి శాపమని, ఇవి పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రమాదం ఉన్నదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ కారిడార్ లో ప్రజావినతుల స్వీకరణకు ముందు జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనపై వందరోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. చట్టప్రకారం 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్లలోపు బాలులకు వివాహం చేయడం నేరమని స్పష్టం చేశారు. బాల్యవివాహాల నివారణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్యవివాహాల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. పిల్లల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, బాల్యవివాహాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.



## శాంతిరం ఇంజనీరింగ్ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు

నంద్యాల . డిసెంబర్ 22 . (పల్లె వెలుగు ):ప్రముఖ గణిత శాస్త్రవేత్త సర్ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఎంతో భక్తితో మరియు ఉత్సాహంతో జరుపుకున్నారు. గణిత శాస్త్ర విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది, ఈ సందర్భంగా రామానుజన్ గణిత రంగానికి చేసిన అమూల్యమైన కృషికి మరియు దాని ప్రపంచ ప్రభావానికి నివాళిగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది.శ్రీనివాస రామానుజన్ అసాధారణ మేధావికి గౌరవం మరియు జ్ఞాపకార్థం, ఆయన చిత్రపటానికి అధికారికంగా పూలమాల వేయడంతో కార్యక్రమం ప్రారంభమైంది. అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థులు ఆయన జీవితం, అంకితభావం మరియు అద్భుతమైన గణిత ఆవిష్కరణలను ప్రతిబింబిస్తూ నివాళులర్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రహ్మణ్యం సభలో ప్రసంగించారు.మరియు ఇంజనీరింగ్ రంగంలో గణితం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. గణితం అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు వెన్నెముకగా నిలుస్తుందని మరియు భవిష్యత్ ఇంజనీర్లకు అవసరమైన విశ్లేషణాత్మక ఆలోచన, ఆవిష్కరణ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.దీని తరువాత, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి. శేషయ్య, గణితం యొక్క భవిష్యత్తు పరిధి మరియు కెరీర్ అవకాశాలపై జ్ఞానోదయ ప్రసంగం చేశారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, రీసెర్చ్, ఫైనాన్స్ మరియు అడ్వాన్స్‌డ్ ఇంజనీరింగ్ అప్లికేషన్స్ వంటి అభివృద్ధి చెందుతున్న డొమైన్‌లలో గణితం ఎలా మార్గాలను తెరుస్తుందో ఆయన వివరించారు, తరగతి గదికి మించి ఈ అంశాన్ని అన్వేషించడానికి విద్యార్థులను ప్రేరేపిస్తుంది.గణితం యొక్క ప్రాముఖ్యతపై మరియు భవిష్యత్తులో గణితం యొక్క అవకాశాలను అన్వేషించడం ద్వారా విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. సీనియర్ అధ్యాపక సభ్యులతో వారి పరస్పర చర్యలు విద్యా, పరిశోధన మరియు పరిశ్రమలలో గణితం యొక్క ఔచిత్యం గురించి లోతైన అంతర్దృష్టులను పొందడానికి వారికి సహాయపడ్డాయి. ఈ సెషన్ విద్యార్థులు తమ ఉత్సుకతను వ్యక్తపరచడానికి, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి మరియు గణిత జ్ఞానం యొక్క దీర్ఘకాలిక ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రోత్సహించింది.ఇతర విభాగాధిపతులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు, ఇంటర్ డిసిప్లినరీ దృక్పథాలను పంచుకున్నారు మరియు ఇంజనీరింగ్ యొక్క అన్ని శాఖలలో గణితం పాత్రను బలోపేతం చేశారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకమైన గమనికతో ముగిసింది, విద్యార్థులలో గణితం పట్ల అవగాహన, ఉత్సుకత మరియు ప్రశంసలను పెంపొందించింది.మొత్తంమీద, గణిత దినోత్సవ వేడుక అర్థవంతంగా మరియు ప్రభావవంతంగా ఉంది, సర్ శ్రీనివాస రామానుజన్‌ను విజయవంతంగా గౌరవించారు మరియు గణితంపై విద్యార్థుల అవగాహనను ఒక ముఖ్యమైన మరియు నిరంతరం అభివృద్ధి చెందుతున్న విభాగంగా బలోపేతం చేశారు.

## రోడ్ల అభివృద్ధికి 13 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బుడ్డా



బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 21 : గ్రామాల అభివృద్ధి విషయంలో మరో మారు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి గాను 13 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేసేందుకుగాను నిధులు మంజూరు చేయించుకున్నారు. గత ఏడాది నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను మంజూరు చేయించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మరో మారు గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు గాను నిధులను మంజూరు చేయించుకోవడంలో సఫలీకృతులయ్యారు. నియోజకవర్గంలోని ఆత్మకూరులో 36 పనులకు గాను మూడు కోట్లు వెలుగోడు మండలంలో 28 పనులు గాను మూడు కోట్లు, మహానంది మండలంలో 50 పనులకు గాను మూడు కోట్లు, బండి ఆత్మకూరు మండలంలో 60 పనులకు గాను నాలుగు కోట్ల నిధుల రూపాయలను మంజూరు చేశారు. జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం కింద నిధులను మంజూరు చేస్తూ కలెక్టర్ రాజకుమారి గనియ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పనులకు గాను సాంకేతిక పరమైన అనుమతి కూడా లభించినట్లుగా తెలుస్తోంది.

### బండి ఆత్మకూరు మండలానికి నాలుగు కోట్లు

నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే బండి ఆత్మకూరు మండలానికి అధికంగా ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. గత ఏడాది సిమెంటు రోడ్ల నిర్మాణానికి గాను మూడు కోట్ల నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే బుడ్డా ఈసారి మండలానికి మరో నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. రాజకీయాలను పక్కనపెట్టి అన్ని గ్రామాలకు నిధులు అందేలా చర్యలు తీసుకున్నారు. పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడంతో గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆనందాల్లో మునిగి తేలుతున్నారు. కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషిచేసి మంజూరైన నిధులను బడుగు బలహీన వర్గాల కాలనీలోనూ, బీసీ ఎస్సీ ప్రాంతాలలోనూ సిమెంట్ రోడ్లకు, డ్రైన్లకు వినియోగించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సూచించినట్లుగా తెలుస్తోంది. మండలంలోని అన్ని గ్రామాలకు నిధులు మంజూరు అయ్యాయి. ఇందులో ఈర్నపాడుకు 30 లక్షలు,కడమల కాలువకు 30 లక్షలు, వెంగల రెడ్డి పేటకు 20 లక్షలు,పార్నపల్లెకు 20 లక్షలు,కాకనూరు కు 10 లక్షలు,బి కోడూరుకు ద్వారకా నగర్కు కలిపి 30 లక్షలు, ఏ కోడూరు 10 లక్షలు, చిన్నదేవలాపురానికి 14.5 లక్షలు, నారాయణ పురానికి 20 లక్షలు, సింగవరానికి 20 లక్షలు, రామాపురానికి 10 లక్షలు, సంత జూటూరు 32.5 లక్షలు, పర మటూరు 20 లక్షలు, భోజనంకు 10 లక్షలు, ఎర్రగుంట్లకు 20 లక్షలు, బండి ఆత్మకూరు కు 20 లక్షల రూపాయలు చొప్పున మొత్తం నాలుగు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. తెలుగుదేశం పార్టీ కొరకు కృషిచేసిన కార్యకర్తలందరూ రోడ్లు నిర్మించుకునే విషయంలో శ్రద్ధ వహించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సూచించినట్లుగా తెలుస్తోంది.

## పి ఆర్ సి కమిషన్ ను వెంటనే వేయాలి - ఆల్ మేవా ఏపీ డిమాండ్.



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

ఆల్ మెవ, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఇంజనీర్ సయ్యద్ ఇమ్రాన్ పాష, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్ ఎం డి అబులైస్, జిల్లా అధ్యక్షులు సయ్యద్ మహమ్మద్ ఫరూక్ అధ్యక్షతన జరిగిన ఆల్ మేవా ఏపీ ,జిల్లా వార్షిక సమావేశానికి సంబంధించిన రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన డి ఎ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా పి ఆర్ సి కమిషన్ ను వేయాలని , ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోమిన్ సైఫుల్ల, నబి రసూల్, మాలిక్ బేగ్, మహమ్మద్ రఫీ అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలీం, మహమ్మద్ గౌస్, మహమ్మద్ ఖాసిం, షఫీ ఉల్లా,మునీర్ అహ్మద్ అమీరుద్దీన్ పాల్గొనడం జరిగింది.

## సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయండి

### నగరపాలక ఇంచార్జీ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 17 అర్జీలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని నగరపాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్ (ఎఫ్ఏసి) ఆర్‌జివి కృష్ణ సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ వార్డుల నుండి 17 అర్జీలను స్వీకరించిన ఇంచార్జీ కమిషనర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, డిసిపి బి.వెంకటరమణ, ఎంఈ మనోహర్, ఆర్ఓ జునైద్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేరు మీద యధావిధిగా కొనసాగించాలి సిపిఐ, సిపిఎం.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జాతీయ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేరు మీద యధావిధిగా కొనసాగించాలని కోరుతూ సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) వామపక్షాల ఆధ్వర్యంలో కోరుతూనంద్యాల పట్టణంలోని నూనెపల్లి బ్రిడ్జి కింద నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ ఆఫీస్ దగ్గర నిరసన తెలుపడం జరిగినది . ఈ కార్యక్రమం నంద్యాల పట్టణ సిపిఎం కార్యదర్శి లక్ష్మణ్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది . ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టం వికసిత్ భారత్ జి రామ్ జి బిల్లును ఉపసంహరించు కోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని, కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని , రాష్ట్ర ప్రభుత్వంపై 40% భారాన్ని వేయనున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే 2 లక్షల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేస్తూ డీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ , సిపిఐ నాయకులు మురళీధర్ ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు సిపిఐ నాయకురాలు సుశీలమ్మ, సిపిఎం నాయకులు రామచంద్రుడు , నరసింహులు , బాల వెంకట్, సిపిఐ, సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎవరిని మిస్ కావద్దు

**జేడీ దయాసాగర్**






బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 22: పల్స్ పోలియో చుక్కలను వేయించడంలో పిల్లలను ఎవరిని మిస్ కావద్దని పల్స్ పోలియో ప్రత్యేక పర్యవేక్షకులు జాయిన్ డైరెక్టర్ దయాసాగర్ వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆయన వెంట జిల్లా ఇమ్మైజేషన్ అధికారి సుదర్శన్ బాబు కూడా ఉన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై సంబంధిత వైద్యాధికారి భావన రెడ్డిని జాయింట్ డైరెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన కోల్డ్ చైన్ సిస్టం తో పాటు రిపోర్టులను కూడా ఆయన పరిశీలించారు. ఎంతమంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు చుక్కలు వేసిన పిల్లలకు టీకాలు వేశారా లేదా అనే విషయాలను కూడా వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు వైద్య సిబ్బంది పల్స్ పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలందరినీ గుర్తించి అందరికీ చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారికి జెడి దయాసాగర్ సూచించారు.

**సంత జూటూరులో**

సంత జూటూరు గ్రామంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర బాలల స్వస్థ కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ అధికారి కాంతారావు నాయక్ పరిశీలించారు. గ్రామాలలో వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి అందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి దినేష్ కుమార్ కు ఆయన సూచించారు. జీరో నుండి ఐదు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకొని పక్షంలో వారందరిని గుర్తించి రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆయన సూచనలు ఇచ్చారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి



ఫైళ్ల నిర్వహణ పూర్తిగా ఈ%-%ఆఫీస్ ద్వారానే జరగాలి



## ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల నుండి సానుకూల స్పందన రావాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరించాలని, ఎండార్స్మెంట్ స్పష్టంగా ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శాఖకు సంబంధించిన ఫైళ్ల నిర్వహణ పూర్తిగా ఈ%-%ఆఫీస్ విధానంలోనే జరగాలని, ఫిజికల్ ఫైళ్లను అనుమతించమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆయా శాఖలకు సంబంధించి కింది స్థాయి అధికారుల వరకు ఈ%-%ఆఫీస్ విధానంలోనే ఫైళ్లను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..ఈ అంశంపై ప్రతి వారం సమీక్షిస్తామని కలెక్టర్ తెలిపారు.పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కు సంబంధించి ఆయా శాఖలకు సంబంధించిన ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజల నుండి సానుకూల స్పందన ఉండాలన్నారు. ముఖ్యంగా పెన్షన్లు, దీపం, పారిశుధ్యం, అన్న క్యాంటీన్లు, వైద్య ఆరోగ్యం తదితర శాఖలపై ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కు సంబంధించి ఫారెస్ట్, ఇరిగేషన్, మధ్యాహ్న భోజనం, సంక్షేమ శాఖలు, క్రీడలు తదితర శాఖలు కూడా జోడించారని, ఈ శాఖల అధికారులు కూడా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారాన్ని కూడా పరిశీలించే అవకాశం ఉన్నందున అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు సంబంధించి కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (%ఖూ×%) వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఈ పీటీఎస్ డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలని తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టంలో మార్పులను వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

## మహాత్మా గాంధీ పేరు తొలగించడం అంటే గాంధీని అవమానించడమే

**వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఎం**




**పల్లె వెలుగు డిసెంబర్ 22 బేతంచెర్ల ప్రతినిధి :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు వామపక్ష పార్టీలు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, సీపీఎం సీనియర్ నాయకులు ఎల్లయ్య, సీపీఎం మండల కార్యదర్శి మధుశేఖర్ ల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సీపీఎం పట్టణ నాయకులు రామాంజనేయులు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టబద్ధ హక్కుగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తీవ్రంగా వ్యతిరేకించారు, యుపిఎ ప్రభుత్వంపై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌళిక స్వభావాన్ని కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నదని, పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేసేందుకు కుట్ర పడుతున్నారని, ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్‌ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని, పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే తప్ప ఒరిగేదేమి లేదన్నారు, ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారు, ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ ను తగ్గించారని, వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాలలో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వలన అత్యంత అవసరమైన సమయాలలో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబడుతుందని, తద్వారా వారిని భూస్వాములపై ఆధారపడేలా చేయడం గమర్హనీయమని, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎ. గా ఉన్న ఈ పథకం పేరును మార్చడం అంటే మహాత్మాగాంధిని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు,ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని, మరోవైపు 10 శాతం నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని, ఈ పథకం అమలుకై ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారన్నారు, మన రాష్ట్రంపై ఏటా సుమారు వేలకోట్లు అదనపు భారం పడనుందని మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ఏఐవైఎఫ్ నాయకులు భాస్కర్, ఖదీర్, బాలు, గోపి, టైలర్ బాలు, తిరుపాలు, సుబ్బరాయుడు, శ్రీను, రవి, శివ, సీపీఎం మండల, పట్టణ నాయకులు రామకృష్ణ, వెంకటేష్ నాయక్, గోరంట్ల, ఖాజా, విష్ణు, హరిక్రిష్ణ, హిమామ్, శ్రీనివాసులు, రామచంద్రుడు, రాజబాబు, ఎస్.కె.భాష, టింగు, నారాయణ, రామశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# లెక్కలు చెప్పేందుకు సిద్ధం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 22 :** బండి ఆత్మకూరు లోని చౌడేశ్వరి అమ్మవారి దేవాలయానికి సంబంధించి లెక్కలు చెప్పడానికి తమ సిద్ధంగా ఉన్నామని ఆలయ కమిటీ కార్యదర్శి సానా నారాయణ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు తమపై చేసిన ఆరోపణలను ఆయన కొట్టి పారేశారు. 2008 వ సంవత్సరం జనవరి 22వ తేదీన తొగటవీర క్షత్రియ కులానికి సంబంధించిన వ్యక్తులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కమిటీ అధ్యక్షులుగా సానా పెద్ద వెంకట రాముడు, కార్యదర్శిగా సానా నారాయణ, కోశాధికారిగా లక్ష్మణ స్వామి గా ఉంటూ కమిటీ నేటికీ పని చేస్తూ ఉందన్నారు. కార్యవర్గ సభ్యులతో కలిపి నిర్విఘ్నముగా కార్యక్రమాలను చేపడుతున్నామని, కొంతకాలంగా ఆలయ కమిటీని లెక్కచేయకుండా పూజారి చౌడయ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించిన జమా ఖర్చులను హుండి ఆదాయాన్ని భూముల గుత్తల విషయాలను వివరంగా రాసి ఉంచడం జరిగిందన్నారు. గతంలో జరిగిన సమావేశాలలోనూ హుండీ లెక్కింపు విషయాన్ని, జమా ఖర్చుల వివరాలను, నిలువ ఉన్న డబ్బులను అందరికీ చూపించడం జరిగిందని, ఈ విషయాన్ని గుడి పూజారి కూడా చూడడం జరిగిందని పేర్కొన్నారు. 2024లో దసరా కార్యక్రమాలు జరిగినప్పుడు కులస్తులతో ఒక సమావేశాన్ని నిర్వహించి జమా ఖర్చుల వివరాలను, నిల్వ ఉన్న సొమ్మును కూడా చూపెట్టడం జరిగిందని అన్నారు. ఆదివారం తమపై అరోపణ చేసినవారంతా లెక్కలను పరిశీలించే సమయంలో ఉన్నారని గుర్తు చేశారు.పూజారికి ప్రతినెల 1వ తేదీన జీతాలు ఇస్తూ రావడం జరుగుతుందని, ఆగస్టు నెలలో జీతం ఇచ్చి పంపగా, ఎందుకో గుడి పూజారి తిరస్కరించడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత కూడా జీతాలు ఇస్తామన్నా పూజారి చౌడయ్యలో ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఎవరి పట్ల ద్వేష భావాలు చూపడం లేదని ఇప్పటికైనా ఆలయానికి సంబంధించి లెక్క పక్కాగా చూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అమ్మవారి సాక్షిగా తాము ఒక పైసా కూడా దుర్వినియోగం చేయడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం గుడికి సంబంధించి 1,86 వేల, 819 రూపాయలు కమిటీ అధ్యక్షుడి వద్ద ఉన్నాయని నిధులను ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని పేర్కొన్నారు. మాన్యం భూమి ప్రస్తుతం 3.50 ఎకరాలు ఉందని,ఇందుకు సంబంధించి గుత్త మాత్రం వస్తుందని అన్నారు. 75 సెంట్ల భూమిలో టేకు చెట్లు ఉన్నాయని మిగతాది సాగులో లేదని కమిటీ కార్యదర్శి నారాయణ పేర్కొన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం.. త్వరితగతిన సమస్యలు పరిష్కరించండి





## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

### ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్: 84 ఫిర్యాదుల స్వీకరణ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు చట్టపరంగా న్యాయం చేయడమే పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పేర్కొన్నారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన బాధితులతో స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, విచారణ జరిపి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో మొత్తం 84 ఫిర్యాదులు నమోదయ్యాయి.

ప్రధాన ఫిర్యాదులు ఇవే:

లి బ్యాంకు లోన్ల పేరిట భారీ మోసం: క్రెడిట్ కార్డులు, బిజినెస్ లోన్లు ఇప్పిస్తామని నమ్మించి, పలు బ్యాంకుల్లో ఒకేసారి రుణాలు మంజూరు చేయించి పరారీలో ఉన్న వంశీ హెూమ్స్‌కు చెందిన కంసాలి కార్తీక్ అనే వ్యక్తిపై కర్నూలుకు చెందిన ఐదుగురు బాధితులు ఫిర్యాదు చేశారు.

లి భూమి ఆన్లైన్ పేరిట వంచన: పొలం రికార్డులను ఆన్లైన్ చేయిస్తానని నమ్మించి ఎమ్మిగనూరుకు చెందిన సుధాకర్ శెట్టి అనే వ్యక్తి తన వద్ద రూ. 5.95 లక్షలు తీసుకుని మోసం చేశాడని నెలిబండ గ్రామానికి చెందిన ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. లి కన్నతండ్రిని కాదన్న ప్రభుత్వ ఉద్యోగులు: నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉండి.. అందరూ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నప్పటికీ, తనను పట్టించుకోకుండా జీవనాధారం లేకుండా చేశారని ఎమ్మిగనూరుకు చెందిన ఎల్లప్ప అనే వృద్ధుడు న్యాయం చేయాలని కోరారు.

లి నకిలీ డాక్యుమెంట్ల గొడవ: ఇంటిని ఆక్రమించుకునేందుకు తన తమ్ముని కుమారుడు నకిలీ పత్రాలు సృష్టించాడని ఖండేరి వీధికి చెందిన హుస్సేన్ బి ఫిర్యాదు చేయగా, తన పొలంలోకి రాకుండా అడ్డుకుని దాడి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పెద్ద తుంబలంకు చెందిన ఖయ్యూం విన్నవించారు.

లి అక్రమ లోన్లపై ఫిర్యాదు: తనకు తెలియకుండా ఇంటిపై లోన్ తీసుకున్న వ్యక్తిపై, సదరు ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకుపై చర్యలు తీసుకోవాలని మహాత్మానగర్‌కు చెందిన పెద్ద వెంకటేశ్వర్లు ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

వచ్చిన ఫిర్యాదులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, చట్టప్రకారం బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐలు శివశంకర్, రమేష్, విజయలక్ష్మి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా పరిష్కార వేదిక లో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్. ఇంటర్నేషనల్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు ఫిర్యాదు

. కాశి నాయన డిసెంబర్ 22. (పల్లె వెలుగు)

శ్రీ అవధూత కాశినాయన మండలం లోఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక భాగంగా బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ వారికి కాకర్ల పీరమ్మ భర్త పేరయ్య అను వారి పేరు మీద ఉన్న పొలం అక్కింగుండ్ల. సావిశెట్టిపల్లెగ్రామ పొలం సర్వేనెంబర్ 164 విస్తీర్ణం 5 ఎకరంలు 19 96 సంవత్సరంలో డికె టి పట్టా మంజూరు చేసి సాగు అనుభవంలో ఉన్నారని అయితే నంద్యాల జిల్లాకు చెందిన దామిరెడ్డి రామిరెడ్డి పైన రెవెన్యూ అధికారులు అక్రమంగా ఆన్లైన్ చేశారని ఈరోజు బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి ఫిర్యాదు చేసి పట్టాదారుకి న్యాయం జరిపించమని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు కోరడమైనది .పూర్తి విచారణ జరిపించి తప్పకుండా న్యాయం చేస్తామని ఆర్డిఓ గారు హామీ ఇవ్వడం జరిగినది. ఆ మండల తాసిల్దార్ వెంకటసుబ్బయ్య మరియు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

**ఎస్టీ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి.**
**పదవ తరగతిలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు చేపట్టాలి.**
**గిరిజన సంక్షేమ వసతిగృహాలలో పరిశుభ్రతను పాటించాలి.**
**ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



జిల్లాలో పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప పేర్కొన్నారు.

సోమవారం ఎస్ బి ఐ కాలనీలోని రామకృష్ణ పీజీ కళాశాల సెమినార్ హాలులో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగుల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. అధికారులు ఎస్టీ వసతి గృహాలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. గిరిజన వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని వచ్చే ఏడాది ప్రతి వసతిగృహంలో 100% విద్యార్థులను చేర్పించే విధంగా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని హాస్టల్ వార్డెన్ లకు సూచించారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యే విధంగా ఇప్పటినుంచే వారికి ప్రత్యేక ట్యూషన్లు ఏర్పాటు చేసి బాగా చదివించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెట్టాలని ఎక్కడైనా మెనూ పాటించని యెడల సంబంధిత వార్డెన్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. ఎస్టీ వసతి గృహాలలో గదుల సమస్య, మంచినీటి సమస్య, మరుగుదొడ్లు వంటి సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారి సమస్యలపై పలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ఇకనుంచి ఎస్టీ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందని విద్యార్థుల నుంచి ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, వసతిగృహాల వార్డన్లు, ఉద్యోగులు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 94 ఫిర్యాదులు.

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**
**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 22-12-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 94 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు,సివిల్ తగాదాలు, మొదలగునవి ఉన్నాయి.

### ఫిర్యాదులలో కొన్ని..

1).రెండు సెంట్లు స్థలం రిజిస్ట్రేషన్ చేయిస్తామని వెంకటేశ్వర్లు, అశోక్, రమణయ్యలు 3,50,000/- నగదు తీసుకొని స్థలం రిజిస్ట్రేషన్ చేయకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణం సాయిబాబా నగర్ కు చెందిన లక్ష్మీదేవి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

2).పొన్నాపురం గ్రామానికి చెందిన పసుపుల రూపేంద్ర, నీరజాక్షి నుండి 2024 లో 3.952 స్థలం కొనుగోలు చేయడం జరిగింది. సదరు స్థలాన్ని కొద్ది రోజుల క్రితం శుభ్రం చేసుకున్నందుకు వెళ్లగా రూపేంద్ర నీరజాక్షి మరికొందరు వచ్చి అదనంగా డబ్బులు చెల్లిస్తేనే స్థలం లోకి రాణిస్తాం అని ఆటంకం కలగజేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నాకు న్యాయం చేయండని పొన్నాపురం గ్రామానికి చెందిన సత్యవతి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

3).నేను వ్యవసాయం వలన జీవనం చేయుచున్నాను.నావద్ద జిల్లెల్ల గ్రామానికి చెందిన మద్దిలేటి అను వ్యక్తి సుమారు 40 రోజుల క్రితం పాలు ఇచ్చే ఒక బర్రెను కొనుగోలు చేసి తీసుకొని వెళ్ళినాడు. ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు. డబ్బులు ఇవ్వమని అడుగగా నాపై దౌర్జన్యం చేయుచున్నాడు. నాకు న్యాయం చేయండని అయ్యలూరు గ్రామానికి చెందిన వెంకటరమణ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 4).బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో సర్వే నంబర్ 718/2 నందు మా పూర్వీకుల నుంచి సంక్రమించిన 1.09 సెంట్ల పొలం కలదు.సదరు స్థలం మాది అనే మహేష్ నాగిరెడ్డి అనువారు మాపై దౌర్జన్యం చేసి బెదిరిస్తున్నారని మాకు న్యాయం చేయండని బేతంచర్ల మండలం గోరుగట్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

# వైభవంగా హిందూ సమ్మేళన కార్యక్రమం











**నంద్యాల . డిసెంబర్ 22 . (పల్లె వెలుగు )**
:రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా హిందువులందరూ ఏకమయ్యే దిశగా ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు సిలివేరు వేణుగోపాల్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రారంభించినప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని హిందూ సంఘటన కోసం ఇప్పటివరకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి శివయోగానంద సరస్వతి వారు మాట్లాడుతూ హిందువులందరూ సంఘటితంగా ఉండాలని రాబోవు తరాలకు మన సాంప్రదాయాలు మన పిల్లలకి అందించాలని తెలిపారు. అతిథిగా విచ్చేసిన కండే శ్యామ్ సుందర్లాల్ మాట్లాడుతూ హిందుత్వం బలపడిందని హిందువుగా జన్మించడం మన పూర్వజన్మ సుకృతమని రాబోవు తరాలు హిందువులే భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్తారని అన్నారు.

ముఖ్య వత్తగా విచ్చేసిన డాక్టర్ ఉదయ్ శంకర్ హిందుత్వం వినా భారతదేశాన్ని ఊహించలేమని ప్రపంచంలో కెల్లా ఇతర సామ్రాజ్యాలపై దండెత్తని జాతి హిందూ జాతి అని గర్వంగా చెప్పగలమని మన దేవీ దేవతలకు కూడా ఆయుధాలు కలిగి ఉంటారని హిందువు ఏమీ చేతకాని వాడు కాదని అవసరమైనప్పుడు అస్త్రాలను ఉపయోగించాలని సభా ముఖంగా తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారు మహిళలు పురుషులు 1700 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కాంప్లెక్స్ వాసులు దుదెల సురేష్ బాబు , కసెట్టి చంద్ర, సిరిగిరి బాలాజీ, కటకం శ్యాంప్రసాద్, ఎంవి చంద్రమౌళి, చింతలపల్లి వాసు, కె.వి రవికుమార్, పండ్లాపురం వసుమతి , డాక్టర్ మాధవి ,డాక్టర్ భార్గవ్వర్ధన్ రెడ్డి , సాత్విక్ రెడ్డి, రాయసం బాబురావు తదితరులు పాల్గొన్నారు.




## గణితంపై ఆసక్తి పెంచుకోవాలి

**మహానంది, పల్లె వెలుగు**
మనిషి జీవితంలో లెక్కల ప్రమేయం లేకుండా ఒకరోజు కూడా గడవదు అనడంలో అతిశయోక్తి లేదు అని మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ పీర్ భాష అన్నారు. సోమవారం మహానంది మండలం తిమ్మాపురంలోని మోడల్ స్కూల్ నందు జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పుట్టిన తేదీలు, ఇంటి బడ్జెట్, టైం మేనేజ్మెంట్, కూడికలు, తీసివేతలు, వెచ్చింపులు ఇలా ఎన్నో విధాలుగా లెక్కలు మన జీవితంలో భాగస్వామ్యం అయ్యాయన్నారు. ప్రపంచంలో కాంపిటీషన్ నెగ్గాలన్న లెక్కలు ఎంతో అవసరం అని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృత కార్యక్రమాలు, గణిత విజ్ఞాన ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణయ్య, సలీం, కృష్ణమూర్తి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తరగతులు పరిశీలించిన డిప్యూటీ సీఈఓ




**పాణ్యం డిసెంబర్ 22 పల్లె వెలుగు :**
స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను సోమవారం డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతులకు హాజరైన విద్యార్థులను ఆయన కొన్ని ప్రశ్నలు వేసే వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా చేయండి గైర్హాజరు కాకుండా ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరును పెంచేలా చూడాలన్నారు. విద్యార్థులు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, చదివే విధానం గురించి విద్యార్థులకు వివరించారు. పరీక్షలు రాసే మెలకువలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఎంఈఓలు కోటయ్య, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి..





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**
నంద్యాల జిల్లా పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి నియోజకవర్గంలోని 75 మందికి సీఎం సహాయక నిధి నుంచి వచ్చిన చెక్కులను 40,46,836 రూపాయలను అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి పేదలకు కొండంత అండగా నిలిచిన మన చంద్రన్న. ఈ చెక్కుల ద్వారా లబ్ధిదారులు ఆరోగ్యం మెరుగుపరచుట కొరకు సీఎం కార్యాలయం నుండి వచ్చిన చెక్కులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కర్నూల్ లోని తన నివాసం నందు లబ్ధిదారులకు అందజేశారు. ఇంతటి మొత్తం రూపాయలు అందించిన నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడివేముల,పాణ్యం ఓర్వకల్లు,కల్లూరు మండలాలకు చెందిన లబ్ధిదారులు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెదురు కుల వృత్తిదారులకు సంపూర్ణ సహకారాలు అందిస్తాం..

**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్..**



**మహానంది, పల్లె వెలుగు**
వెదురు కుల వృత్తిదారులకు సంపూర్ణ సహకారాలు అందిస్తాం అని ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పేర్కొన్నట్లు మహానంది మండల జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున, మారెడ్డి రామయ్యలు తెలిపారు. సోమవారం మహానంది మండలంలోని గాజులపల్లె , ఆర్ఎస్ గాజులపల్లె, తిమ్మాపురం, మహానంది పలు గ్రామాల్లో వెదురు కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న మెదరి, ఏరుకల వారి సమస్యలను మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. అడవి శాఖ అధికారుల వేధింపులు ఎక్కువ అయ్యాయని, వెదురు సేకరించుకోకుండా అడ్డుకుని మా కడుపులు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మాకు ఈ సమస్యను పరిష్కరించి జీవనోపాధి కల్పించాలని మెదరులు, జనసేన పార్టీ మండల నాయకులు కోరారు. ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. ఈ సమస్యను అటవీ శాఖ అధికారులతో చర్చించి వేగవంతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గత మూడు నెలల క్రితం అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాలను విడుదల చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది జనసేన నాయకులు తెలిపారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఉపముఖ్యమంత్రి కి జనసేన నాయకులు,మెదరి, ఎరుకల కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## గణిత దినోత్సవ వేడుకలు ప్రారంభం




**దొర్నిపాడు డిసెంబర్ 22 పల్లె వెలుగు న్యూస్**
మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె, నాగ పుల్లయ్య ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుధాకర్ జాతీయ గణితదినోత్సవ వేడుకలను ప్రారంభించారు వేడుకల సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు అనంతరం విద్యార్థులు వారి మేధా నైపుణ్యంతో చేసిన ప్రాజెక్టుల ప్రదర్శనను ప్రారంభించారు విద్యార్థులు వారు చేసిన ప్రాజెక్టుల గురించి చక్కగా వివరించారు గణిత శాస్త్ర మేధావుల గురించి వారి మాటల్లో గొప్పగా మాట్లాడారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు గణిత మేధావుల వలె చక్కగా చదివి మంచి మేధాశక్తిని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# గుడిసె కృష్ణమ్మను కలిసిన గజ్జహల్లి కూటమి నాయకులు

**హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 22**

తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్ష పదవిని పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మకు పార్టీ హైకమాండ్ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మని సోమవారం గజ్జహల్లి టిడిపి యువ నాయకుడు మహమ్మద్, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి రామలింగ, జనసేన పార్టీ యువ నాయకుడు హరుణ్ భాష మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పదవిని అధిష్టించిన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించింది అన్నారు. అదేవిధంగా ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులలో వర్గ విభాగాలు ఏర్పడ్డాయని వాటిని తొలగిస్తేనే ఆలూరు నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో టిడిపి బలపడి సత్తా చాటుతుందని వారన్నారు. పార్టీలు విభేదాలు వల్ల కొంతమంది నాయకులు, కార్యకర్తలు పార్టీకి దూరంగా ఉన్నారని, ప్రతి ఒక్క నాయకులను, కార్యకర్తలను పార్టీలో సగర్వంగా తిరిగే విధంగా దృష్టి ఉంచాలని కోరారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి, నాయకులు కార్యకర్తలు విలీనం దృష్టిలో ఉంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు మండలం టిడిపి ఇన్చార్జ్ మల్లికార్జున తదితరులు



పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం:-

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

జాతీయ గణిత దినోత్సవాన్ని గడివేములలో ఉన్న శ్రీ రవీంద్ర భారతి పాఠశాల లో యాజమాన్యం వారు ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల గణిత ఉపాధ్యాయులు రాఘవేంద్ర మాట్లాడుతూ గణితంపై మక్కువ పెంచుకున్నట్లయితే జీవితంలో అనేక సమస్యలను పరిష్కరించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ గణిత నమూనాలు ప్రదర్శించారు వాటిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు చూసి ఆనందం వ్యక్తం చేశారు అలాగే గణితం కు సంబందించిన వివిధ ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## నేడు మండల సమావేశం

**దొర్నిపాడు డిసెంబర్ 22 పల్లె వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన దొర్నిపాడుఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలములోని ప్రజా ప్రతినిధులు సర్పంచులు, మండల స్థాయి అధికారులు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు, ఈ సమావేశంలో మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై అధికారులు చర్చిస్తారన్నారు ఈ కార్యక్రమంలో కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు

## కుక్కల దాడిలో కృష్ణ జింక మృతి





**దొర్నిపాడు,డిసెంబర్:22 పల్లె వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన దొర్ని పాడు గ్రామ సమీపంలో గల పొలాల్లో సోమవారం మేతకు వచ్చిన కృష్ణ జింకపై కుక్కలు దాడి చేయడంతో దాడిలో తీవ్రంగా గాయపడి జింక మృతి చెందింది. చనిపోయిన జింక కళేబరాన్ని కుక్కలు పొలంలో లాక్కోస్తుండగా గమనించిన ప్రజలు కుక్కలను తరిమారు. అప్పటికే జింక మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బనగానపల్లె అటవీశాఖ డిప్యూటి రేంజర్ సయ్యద్ మగ్బుల్,కు సమాచారం ఇవ్వగా వెంటనే తమ సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన జింకను పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారి మాట్లాడుతూ అడవి జంతు పరిరక్షణ చట్టం షెడ్యూల్ 1 తరగతికి చెందిన కృష్ణజింకలు పచ్చికమేయడానికి పొలంలోకి వస్తుంటాయన్నారు అదనుచూసి కుక్కలు దాడి చేయడంతో జింక మరణించిందని ఆయన అన్నారు ,మృతి చెందిన జింకకుపంచ నామ, పోస్టుమార్టంనిమిత్తం పశు వైద్యాధికారి డాక్టర్ చిన్న బాబు,కు సమా చారం ఇవ్వగా ఆయన సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొనిమృతి చెందిన జింకను పంచనామం పూర్తి చేసారన్నారు




## నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గారిని కలిసిన జిల్లా వడ్డెర నాయకులు..

**పల్లె వెలుగు దినపత్రిక** గడివేముల నంద్యాల జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో జనవరి 11 వ తేదీన నిర్వహించబోయే రేనాటి వీరుడు, మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుడు, గెరిల్లా యుద్ధ వీరుడు మరియు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి సర్వ సైన్యాధ్యక్షుడు శ్రీ వడ్డే ఓబన్న గారి జయంతి ఉత్సవాలను జిల్లా హెడ్ క్వార్టర్ లో ఘణంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఇదే విషయం పై బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ అధికారి గారి ఆహ్వానం మేరకు వెల్ఫేర్ కార్యాలయం వెళ్లి జయంతి ఉత్సవాలు నిర్వహించడానికి తగిన సభ ప్రాంగణం విషయం మరియు తగిన సలహాలు,సూచనలు ఇవ్వటం జరిగింది.

ఈ కార్యక్రమం లో బీజేపీ సేవా పక్వాడ్ నంద్యాల జిల్లా కన్వీనర్ వడ్డే చల్లా మద్దిలేటి, మహానంది వడ్డెర అన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి వడ్డే తిరుపతి వెంకటేశ్వర రావు, శ్రీ ఒడ్డే ఓబన్న గారి 6 వ తరం వారసులు వడ్డే మంజుల బాల నరసింహులు గారు, వడ్డే గోగుల గోపాల్,ABOSS నంద్యాల జిల్లా అధ్యక్షులు వడ్డే బివిఎన్ రాజు , ట్రెజరర్ వడ్డే సంపంగి శివకృష్ణ, జనరల్ సెక్రటరీ వడ్డే కేతన సురేష్ లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్చొద్దని వినతి

**మహానంది, పల్లె వెలుగు**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చవద్దని వినతిపత్రం అందజేశారు. సోమవారం మహానంది మండలం తిమ్మాపురంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ దౌలాకు బికె ఎం యు మండల కార్యదర్శి లక్ష్మణ్,రైతు సంఘం జిల్లా నాయకులు ఎం రాజేశ్వరయ్య లు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ..యూపీఏ 1 గవర్నమెంట్ లో కమ్యూనిస్టులు పోరాడి సాధించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని కోరారు. పని దినాల వేతనాన్ని పెంచుతూ పని రోజులను కూడా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజు, గురుమూర్తి, దస్తగిరి,సామేలు, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన గౌరు చరిత రెడ్డి కి అభినందనలు తెలిపిన నాయకులు.



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారికి టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే ఆఫీస్ నందు గడివేముల మండల టిడిపి నాయకులు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నంద్యాల జిల్లా అధ్యక్షురాలుగా నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ బాధ్యతను నంద్యాల జిల్లాను నియోజకవర్గంలో అభివృద్ధి బాటలు నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు,టిడిపి నాయకులు ఈ సందర్భంగా వారు మన ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఇలాంటి ఉన్నతమైన పదవులు మరెన్నో పొందాలని దేవుని కృప వలన ఆయుష్ ఆరోగ్యాలు ఎల్లవేళలా ఆ కుటుంబానికి ఉండాలని గడివేముల మండల టిడిపి అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి, బూజనూరు గ్రామ టిడిపి అధ్యక్షులు పంట వెంకట రామిరెడ్డి మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలకాడమిలో ఘనముగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



నంద్యాల పట్టణంలోని స్థానిక బాల అకాడమీ విద్యాసంస్థ నందు జాతీయ గణిత దినోత్సవమును' ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల పౌండర్ జి ఎం వి. కొండయ్య , డైరెక్టర్ జిఎంవి రవీంద్రనాథ్ , కరస్పాండెంట్ మాధవిలత మేడమ్ మరియు పాఠశాల గణిత ఉపాధ్యాయులైన లక్ష్మి నారాయణ , శాంతి శేఖర్ , శ్రీను , అంజనా మేడమ్ పాల్గొని మాట్లాడుతూ ప్రముఖ భారత గణిత శస్త్ర జ్ఞడు శ్రీనివాస రామంజన్ 1887 డిసెంబర్ 22న ఎరోడ్ లో జన్మించారు. ఆయన జన్మదినమునే జాతీయ గణిత దినోత్సవముగా జరుపుకోవడము జరుగుతున్నది. నిత్య జీవితంలో గణిత ప్రయోజనాలను గురించి ప్రాముఖ్యతను గురించి పిల్లలకు అర్థమయ్యే విధముగా వివరించడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు గణిత పరమైన ప్రాజెక్టులను చక్కగా చేసి, వాటిని వివరించడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొనడము జరిగినది.



# విద్యార్థుల్లో పరిశుభ్రత అలవాట్లు పెంపొందించేందుకు 'ముస్తాబు' కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల.

పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పెంపొందించేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 'ముస్తాబు' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ముస్తాబు కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముస్తాబు కార్యక్రమంలో భాగంగా ప్రతి తరగతి గది, వసతిగృహంలో ఒక 'ముస్తాబు కార్నర్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్నర్‌లో అద్దం, దువ్వెన, తువ్వాలు, సబ్బు, నెయిల్ కట్టర్, హ్యాండ్‌వాష్, బకెట్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేందుకు పరిశుభ్రంగా ఉండే విద్యార్థులను 'పరిశుభ్రత నాయకులు'గా ఎంపిక చేసి, చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అంశాలను పర్యవేక్షించే బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అలాగే చేతులు కడుక్కునే సరైన విధానం, గోళ్ల సంరక్షణ, జట్టు శుభ్రత, మరుగుదొడ్డి వినియోగం వంటి అంశాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా చార్టులు, పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోజువారీ వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లుగా మారడమే కాకుండా, పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరు కావడం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

### పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలి - జిల్లా కలెక్టర్.

పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా జిల్లాలోని 281 ఉన్నత




పాఠశాలలకు ఒక్కొక్క అధికారిని ఒక్కో పాఠశాలకు ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్)గా నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలను తరచుగా సందర్శిస్తూ విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం అందించి మంచి మార్కులు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2023%-%24 సంవత్సరంలో జిల్లా రాష్ట్ర స్థాయిలో 19వ స్థానంలో, 2024లో 17వ స్థానంలో నిలిచిందని, ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను టాప్%-%10లో నిలబెట్టేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం.

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా లక్ష్యంగా ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్ లో ప్రజావినతుల స్వీకరణ అనంతరం 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమంపై ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో నిర్దేశిత గ్రామాలు, పట్టణ వార్డులను సందర్శించి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిశీలించి వివరాలు సేకరిస్తారని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.

ఈ సందర్భంగా 11 కేవీ, ఎల్‌టీ, వ్యవసాయ విద్యుత్ లైన్లను కూడా పరిశీలించనున్నట్లు తెలిపారు. వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి మార్పు చేయడం, క్రిందకు వేలాడుతున్న వైర్లను సరిచేయడం, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిమ్మలను ఎత్తు పెంచడం, రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం ఇవ్వడం, స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 'డయల్ యువర్ సీఎండీ' కార్యక్రమం ద్వారా (ఫోన్ నంబర్: 89777 16661) అలాగే ప్రతి సోమవారం ఉదయం 8 గంటల నుంచి 9.30 గంటల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమం ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే విద్యుత్ సమస్యల నివారణకు టోల్ ఫ్రీ నంబర్లు 1912, 1800 425 155 333 లేదా వాట్సాప్ నంబర్ 91333 31912 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఇంధనాన్ని పొదుపుగా వినియోగించి భావితరాలకు వెలుగును అందిద్దామని, ఆన్లైన్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించి సమయాన్ని ఆదా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. అనంతరం 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమ పోస్టర్ ను కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు.

# బాలికలపై లైంగిక వేధింపుల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం.





## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం, బాలికలపై లైంగిక వేధింపుల నిర్మూలనపై అవగాహన, టోల్ ఫ్రీ నంబర్ల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న వేధింపులను నిరోధించే చట్టాలపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంగా బాధ్యత తీసుకొని ఈ అకృత్యాలను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో బాలికలు, యువతులపై జరుగుతున్న వేధింపులు, ఆత్మహత్యాయత్నాలు, బలవన్మరణాలు వంటి సంఘటనలపై మహిళలు, బాలికలకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రోడ్డుపై లేదా బహిరంగ ప్రదేశాల్లో బాలికలపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే అరికట్టాలంటే అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. అవసర సమయంలో 1098 (చైల్డ్ హెల్ప్ లైన్), 112 (దిశా హెల్ప్ లైన్), 181 (ఉమెన్ హెల్ప్ లైన్), 100 (ఏపీ పోలీస్ డయల్), 108 (ఎమర్జెన్సీ సేవలు), 104 (మెడికల్ హెల్ప్ లైన్) వంటి టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించి రక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోక్సో సవరణ చట్టం-2012లోని సెక్షన్ 17 ప్రకారం బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటామని ఐసిడిఎస్ పీడీ లీలావతి ఆధ్వర్యంలో అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్లకు, టీచర్లకు సాంసంగ్ ఫైవ్%-%జీ సెల్ ఫోన్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.

# నేడు గాజులపల్లె, గోపవరం గ్రామాల్లో కరెంటు కట్



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె, గోపవరం గ్రామాల్లో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మంగళవారం గాజులపల్లె సబ్ స్టేషన్లో కొత్త బ్రేకర్లు ఏర్పాటులో భాగంగా ఉదయం 9:30 నుంచి 11:30 గంటల వరకు కరెంట్ ఉండదన్నారు. గోపవరంలో కరెంటోల్ల జన బాట కార్యక్రమం సందర్భంగా ఉదయం 11:30నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉండదన్నారు. జన బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఎస్ఐని కలిసిన టిడిపినాయకులు

దొర్నిపాడు డిసెంబర్ 22పల్లె వెలుగు న్యూస్

స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్,ఐ, శ్రీకాంత్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు, ఆయనను గౌరవపూర్వకంగా కలిసేందుకు దొర్నిపాడు టిడిపి యువ నాయకులు పగడాలప్రతాప్, శేఖర్ రామకృష్ణ, సతీష్ పగడాల శీను,తదితర టిడిపి నాయకులు సోమవారం ఎస్సై ని కలిసి పూలమాలతోసత్క రించి ఆయనకు అభినందనలు తెలిపారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతంలో భాగంగా దొర్నిపాడు గ్రామంలో ప్రతిమంగళవారం సంతరోజు ట్రాఫిక్ ఉందని అలాగే పొలాల గట్ల వెంట మద్యం సేవించి సీసాలు అక్కడే వేస్తుండంతో రైతులు ఇబ్బంది పడుతునట్లు ఎస్,ఐ,దృష్టికి తీసుక వచ్చారు.



# “ కోలాట గజ్జ పూజ మహోత్సవం”

## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి– వామపక్షాలు సోమప్ప సర్కిల్లో ధర్నా



ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 22

ఉపాధి హామీ చట్టాన్ని ఇటువంటి మార్పులు చేయకుండా కొనసాగించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 1996 నుండి 2004 వరకు దాదాపు 8 సంవత్సరములు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని ఎన్డీఏ మోడీ ప్రభుత్వం మతతత్వ పేర్లతో ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం వల్ల పేదలకు చాలా అన్యాయం జరుగుతుందని వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు సిపిఎం సిపిఐ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ సర్కిల్ నందు ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాకు సిపిఐ జిల్లా పార్టీ నాయకులు పి పంపన గౌడ్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి గోవిందు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రాజు వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని పేదలు చిన్న సన్నకారు రైతులు వీరికి దాదాపు 6 మాసాల నుండి 8 మాసాల వరకు ఉపాధి లేక ఆకలి మంటలతో అల్లాడుతున్న పరిస్థితుల్లో వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి నుండి ఢిల్లీ వరకు ఉపాధి హామీ చట్టం అమలుకై పోరాటాలు నిర్వహించారని ఈ పోరాటాల వల్ల కేంద్ర ప్రభుత్వం 2004 2005 యూపీఏ వన్ ప్రభుత్వం కాంగ్రెస్ కమ్యూనిస్టులు ప్రభుత్వం పార్లమెంటు బడ్జెట్లో సమావేశాలలో గ్రామీణ వ్యవసాయ కూలీలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును బిల్లును చేశారని తెలిపారు ఇటువంటి పోరాటాలు ద్వారా తెచ్చిన ఉపాధి హామీ పథకం పథకం చట్టాన్ని మతతత్వ పేరుతో వ్యవసాయ కూలీలకు కడుపు కొట్టే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు కొత్త చట్టాన్ని తెచ్చారని విమర్శించారు వ్యవసాయ కార్మికులు చిన్న సన్నకారు రైతులు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టం పాత పద్ధతిలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వామపక్ష పార్టీ నాయకులు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వి బి జి రాంజీ స్కీమును తక్షణమే రద్దు చేయాలని లేని పక్షమున క్షేత్రస్థాయి నుండి పార్లమెంటు భవనం వరకు వ్యవసాయ కూలీలు మరో పోరాటానికి సిద్ధమవుతారని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు జి రంగన్న బి రాముడు కే ప్రసాద్ ఎం రాజీవ్ అబ్దుల్ రమేషు రాఘవరెడ్డి దాదా గౌడు ఏసేపు నల్లన బి గోపాల్ కే ఇస్మాయిల్ పకీరప్ప మరియు వామపక్ష పార్టీల కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

## శ్రీశైలం సీఐగా జీవన్ బాధ్యతలు



పల్లె వెలుగు శ్రీశైలం...

శ్రీశైలం నూతన సి.ఐ గా జీవన్ గంగనాథ్ బాబు సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు నంద్యాల డిసిఆర్బిలో సి.ఐ గా విధులు నిర్వహిస్తున్న ఆయనను శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసిన సంగతి తెలిసిందే శ్రీశైలం నూతన సి.ఐ గా బాధ్యతలు చేపట్టిన ఆయన కు తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు ఇక్కడ పనిచేస్తున్న సీ.ఐ ప్రసాద్ రావు ను గోనెగండ్ల పోలీస్ స్టేషన్ కి బదిలీ చేశారు.

## జాతీయ గణిత దినోత్సవమును ఘనంగా నిర్వహించిన శ్రీరాజరాజేశ్వరి యాజమాన్యం..







గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

ంద్యాల జిల్లా గడివేముల మండలంలో ఉన్న రాజరాజేశ్వరి విద్యాసంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలను విద్యాసంస్థ అధినేత రామేశ్వర రావు, ఏవో, రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 22వ తేదిన జాతీయ గణిత దినోత్సవమును’ ఘనంగా జరుపుకోవడం ఒక శుభ పరిణామం, ప్రముఖ భారత గణిత శస్త్ర జ్ఞుడు శ్రీనివాస రామంజన్ గారు 1887 డిసెంబర్ 22న ఎరోడ్ లో జన్మించారు. ఆయన జన్మదినమునే జాతీయ గణిత దినోత్సవముగా జరుపుకోవడము జరుగుతున్నది. నిత్య జీవితంలో గణిత ప్రయోజనాలను గురించి ప్రాముఖ్యతను గురించి పిల్లలకు అర్థమయ్యే విధముగా వివరించడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు గణిత పరమైన ప్రాజెక్టులను చక్కగా చేసి, వాటిని వివరించడము జరిగినది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడము జరిగినది.

# నంద్యాల ఫారెస్ట్ డైరెక్టరీ కార్యాలయం వద్ద మేదరి, ఎరుకలి కులస్తుల ఆందోళన..





## ఫారెస్ట్ అధికారులు పట్టుకున్న వాహనాలను విడుదల చేయాలి.. సొసైటీల ద్వారా వెదురును అందించాలి.

మహానంది, పల్లె వెలుగు

నంద్యాల ఫారెస్ట్ డైరెక్టరీ కార్యాలయం వద్ద మేదరి, ఎరుకలి గిరిజనులు కుల సంఘాలతో కలిసి ఆందోళన చేపట్టారు. సోమవారం నంద్యాలలోని రైతు నగరం నుంచి అటవీ శాఖ కార్యాలయం వరకు మహానంది మండలంలోని పలు గ్రామాల మేదరి, ఎరుకలి గిరిజనులు కుల సంఘాలతో కలిసి కర్నూలు హైవే రహదారిపై చుట్టలు, విసన కర్రలు కర్రలు అల్లి ఆందోళన చేశారు.అనంతరం కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి ఆధ్వర్యంలో డి ఎఫ్ ఓ అనురాగ్ మీనాకు వినతి పత్రం అందజేశారు.ఆయన మాట్లాడుతూ.. ఎక్కడా లేని అటవీశాఖ రూల్స్ ఒక్క నంద్యాల లోనే ఉన్నాయా అని,పొట్టకూటి కోసం జీవనోపాధిగా చేతురవృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారిపై మీ జులుం ఆపాలన్నారు. పట్టుకున్న వాహనాలను వదిలి పెట్టాలన్నారు.సర్పంచ్ అస్లాం భాష మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష నాయకులు ఏ విధంగా అయితే బురద జల్లుతారో అలానే అటవీశాఖ అధికారుల ప్రవర్తన ఉందన్నారు. ఎప్పుడు లేని రూల్స్ ఇప్పుడేమిటి అని గత ప్రభుత్వంలో ఇలాంటివి జరగలేదా ఇప్పుడు మేము దొంగలం అయితే గతంలో ఉన్న డీఎఫ్ఓ, ఎఫ్ డి, తదితర అధికారుల హయాంలో ఇవన్నీ జరగలేదా అలాంటప్పుడు మీరు కూడా దొంగలే, ఏది ఏమైనా మా ప్రజలకు న్యాయం జరిగేంతవరకు ఈ సమ్మె విరమించబోమని తెలిపారు. అనంతరం డిఎఫ్ఓ అనురాగ్ మీనా మాట్లాడుతూ.. పట్టుబడిన వాహనాలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.కుల వృత్తిదారులకు వెదురు అటవీ శాఖ నుండే వచ్చేలా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.వెదురు కుల వృత్తిదారులు మాట్లాడుతూ.. చంద్రికలు, గంపలు, చాటలు వంటివి తయారు చేసుకుని జీవనం సాగించే వారమని, గత కొంతకాలంగా అటవీ శాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించి జీవనోపాది కల్పించాలని, ఎటువంటి ఆంక్షలు లేకుండా రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రస్తుతం మేం తయారు చేసుకొని ఉన్న చంద్రికలను అటవీ అధికారులు పట్టుకున్న వాహనాలను తక్షణమే విడుదల చెయ్యాలి తెలిపారు. ప్రభుత్వం ,అటవీ అధికారులు సొసైటీల ద్వారా వెదురును అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ కన్వీనర్ కంచర్ల శివ, క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు,బుడ్డారెడ్డి శ్రీనివాస రెడ్డి, గంగవరపు శశికళ కొండారెడ్డి, దస్తగిరి,కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీశైలం ఉభయ దేవాలయాల హుండీల లెక్కింపు



పల్లె వెలుగు శ్రీశైలం...

శ్రీశైలం మహా క్షేత్రంలో జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ.4,89,38,741/- నగదు రాబడిగా లభించింది.కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 27 రోజులలో సమర్పించడం జరిగింది.

అదేవిధంగా 570 %-% యుఎస్ఏ డాలర్లు, 47 %-% సింగపూరు డాలర్లు, 20 %-% సౌది అరేబియా రియాల్స్, 30- యు.ఏ.ఈ దిర్హామ్స్, 80 %-% ఆస్ట్రేలియా డాలర్లు, 15 %-% ఇంగ్లాడ్ పౌండ్స్, 25 %-% కెనడా డాలర్లు, 14 %-% మలేషియా రింగిట్స్, 03 - కత్తార్ రియాల్స్, 05 %-%న్యూజిలాండ్ డాలర్లు, 500 %-% సౌత్ ఆఫ్రికా రాండ్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.

కాగా అప్రైజర్ హాజరు కాని కారణంగా బంగారు, వెండి లెక్కించబడలేదు.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.

ఈ హుండీల లెక్కింపులో పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు అండగా కూటమి ప్రభుత్వం













**-చర్చిల నిర్మాణం, పాస్టర్లకు గౌరవ వేతనాలు, స్మశాన వాటికలకు ప్రభుత్వ స్థలాలు**

**-ఏసుక్రీస్తు శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలి**

**-విజయవాడలో జరిగిన హై టీ కార్యక్రమంలో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు**

**-ఏ- ప్లస్ కన్వెన్షన్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు**

విజయవాడ :డిసెంబర్ 22 . (పల్లె వెలుగు ):రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ%శీ% అహర్నిశలు కృషి చేస్తూ అండగా నిలుస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.సోమవారం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ నేతృత్వంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా హై టీ ( తేనేటి విందు) సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విజయవాడ నగరంలోని ఏ- ప్లస్ కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మత సామరస్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఫరూక్ అన్నారు.ఐదేళ్ల గత ప్రభుత్వంలో క్రైస్తవుల అభివృద్ధి అధోగతి పాలు అయిందని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. క్రైస్తవుల స్మశాన వాటికల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించామన్నారు.ముఖ్యమంత్రి గా చంద్రబాబు హయాంలోనే క్రైస్తవులు జెరూసలెం యాత్రకు ఆర్థిక సహాయం అందించే పథకం తెచ్చి అమలు చేయడం జరిగిందన్నారు.

ఈ ఏడాది జెరూసలేం యాత్రకు నిధులు కేటాయించామని తెలిపారు. గుంటూరులో గతంలో టిడిపి ప్రభుత్వం రూ. 16 కోట్లతో క్రిస్టియన్ భవన్ నిర్మాణ పనులు చేపట్టి 70 శాతం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు పూర్తి కి గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.అదనంగా నిధులు మంజూరు చేసి త్వరలోనే పూర్తి క్రిస్టియన్ భవన్ పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హై టీ కార్యక్రమం కోసం జిల్లా కు రూ. 2 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసి ఘనంగా నిర్వహించామన్నారు.లి
లిగత ప్రభుత్వ వైఖరితో, వ్యవస్థలన్నీ గాడి తప్పి, తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిన పెడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యం లోని కూటమిప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి ఫరూక్ కోరారు. ఏసుక్రీస్తు శాంతి, కరుణ బోధనలను ఆచరిస్తూ, క్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జవహర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ,మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్,రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన బిషప్ లు, పాస్టర్లు, దైవ ప్రసంగీకులు, క్రైస్తవ మత పెద్దలు, భారీ ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు.



## వైయస్సార్ నగర్ నందు ఘనంగా 'సఫోజ్ గ్రాండ్ క్రిస్మస్ సంబరాలు..

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ఎండి ఫయాజ్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
నంద్యాల పట్టణంలోని 38 వార్డ్ వై.ఎస్.ఆర్ నగర్‌లో తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 'సఫోజ్ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు' అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్ఎండి. ఫయాజ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఆరాధించే యేసుక్రీస్తు కేవలం ఒక్క మతానికే పరిమితం కాదని, ఆయన మానవాళి మొత్తానికి మార్గదర్శి. సమాజంలో ద్వేషాన్ని వీడి, ఒకరినొకరు ప్రేమించుకోవాలని ఆయన బోధించారని. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, తోటి మనిషిని ప్రేమించడమే నిజమైన భక్తి" అని ఫయాజ్ అన్నారు. నంద్యాల గడ్డ ఎప్పుడూ మత సామరస్యానికి నిలయమని, ఇక్కడ హిందూ, ముస్లిం, క్రైస్తవులు సోదరభావంతో మెలుగుతారని ఆయన కొనియాడారు. ఇలాంటి పండుగలు మన మధ్య ఉన్న బంధాలను మరింత బలోపేతం చేస్తాయని, విభజన రాజకీయాలకు తావులేకుండా అందరూ అభివృద్ధి పథంలో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఈ భారీ క్రిస్మస్ వేడుకలను ఏర్పాటు చేసిన తాటికొండ బుగ్గరాముడు (యేసుదాసు) ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల కోసం పోరాడుతూనే, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపడం సంతోషకరమని పేర్కొన్నారు. పేదలకు, అణగారిన వర్గాలకు అండగా నిలవడమే క్రిస్మస్ పండుగ యొక్క అసలైన పరమార్థమని ఆయన గుర్తు చేశారు.
ఈ సందర్భంగా నిర్వాహకుడు తాటికొండ బుగ్గ రాముడు ( యేసుదాసు) మాట్లాడుతూ ప్రతి ఇంటా క్రిస్మస్ వెలుగులు నిండాలని ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన గొప్ప దైవం యేసుక్రీస్తు అని. ఆయన చూపిన ప్రేమ, కరుణ, సహనం అనే మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. నంద్యాల పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ క్రిస్మస్ వేడుకలు ప్రతి పేదవాడి ఇంట్లో వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ వేడుకలకు కేవలం ఒక వర్గానికో, పార్టీకో పరిమితం కాకుండా, పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలను, రాజకీయ నాయకులను మరియు ఆత్మీయులను సాదరంగా ఆహ్వానించమన్నారు . వై.ఎస్.ఆర్ నగర్‌లోని నా నివాసం వద్ద జరిగిన ఈ భారీ బహిరంగ సభలో దైవజనులు ఇచ్చే దైవ సందేశం ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక మార్పు తీసుకువస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ సభను జయప్రదం చేయడానికి తరలివచ్చిన నాయకులకు, పెద్దలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
అనంతరం ఈ వేడుకలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ జి. పెద్ద సోమ్లా నాయక్, పి.పాల్ కిషోర్ , కన్వీనర్ డి.పాల్ జోసెఫ్ దైవ సందేశాన్ని అందించారు. అనంతరం నిర్వాహకుడు తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పాస్టర్లకు నూతన వస్త్రాలు, మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది అలాగే ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమం తాటికొండ మహేష్ బాబు,
మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, సాయిరాం, కృపాకర్ ,జార్జ్, మిద్దె హుస్సేన్, నందం బాబురావు, గోవింద్ నాయుడు, నాగేశ్వరావు, ప్రసాద్ రెడ్డి, షాకీర్ మరియు పాస్టర్లు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విదేశీ విద్యలో ఏపీ టాప్.. అమెరికాను దాటేసిన కెనడా: నీతి ఆయోగ్ నివేదిక

**విదేశాలకు విద్యార్థులను పంపడంలో ఆంధ్రప్రదేశ్ టాప్**

**అమెరికాను వెనక్కి నెట్టి భారత విద్యార్థులకు కెనడా మొదటి ఎంపిక**

**పెరిగిపోతున్న బ్రెయిన్ డ్రెయిన్‌పై నీతి ఆయోగ్ ఆందోళన**

**భారత్‌లో విదేశీ వర్సిటీల ఏర్పాటుకు కేంద్రం ప్రోత్సాహం**

ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్తున్న భారత విద్యార్థుల విషయంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. అదే సమయంలో, భారత విద్యార్థులు ఎక్కువగా ఇష్టపడే దేశంగా అమెరికాను అధిగమించి కెనడా మొదటి స్థానానికి చేరింది. ఈ కీలక విషయాలను నీతి ఆయోగ్ "భారత్‌లో ఉన్నత విద్య అంతర్జాతీయాకరణ" పేరుతో విడుదల చేసిన నివేదిక వెల్లడించింది.నివేదిక ప్రకారం, 2016 నుంచి 2020 వరకు విదేశాలకు విద్యార్థులను పంపడంలో ఆంధ్రప్రదేశ్ వరుసగా మొదటి స్థానంలో ఉంది. 2018లో ఏపీ నుంచి రికార్డు స్థాయిలో 62,771 మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లారు. ఏపీ తర్వాత మహారాష్ట్ర, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి.

గత కొన్నేళ్లుగా భారత విద్యార్థుల ప్రాధాన్యతల్లోనూ స్పష్టమైన మార్పు కనిపించింది. 2016లో అమెరికాలో 4.23 లక్షల మంది భారత విద్యార్థులు ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 3.37 లక్షలకు తగ్గింది. ఇదే సమయంలో కెనడాలో భారత విద్యార్థుల సంఖ్య 94,240 నుంచి ఏకంగా 4.27 లక్షలకు పెరిగింది. ఇది దాదాపు 350 శాతం పెరుగుదల. అటు యునైటెడ్ కింగ్‌డమ్‌కు వెళ్లే విద్యార్థుల సంఖ్య కూడా భారీగా పెరిగింది.

అయితే, ఈ వలసల వల్ల దేశంపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని నీతి ఆయోగ్ ఆందోళన వ్యక్తం చేసింది. విదేశీ విద్య కోసం భారతీయులు చేస్తున్న ఖర్చు 2013%-%14లో దాదాపు రూ. 29,000 కోట్లు ఉండగా ఇది 2025 నాటికి 70 బిలియన్ డాలర్లకు (దేశ జీడీపీలో 2 శాతం) చేరుకోవచ్చని అంచనా. ముఖ్యంగా ఇంజినీరింగ్, మ్యాథ్స్, కంప్యూటర్ సైన్స్ వంటి %ూజువీ% రంగాల్లోని ప్రతిభావంతులు దేశం విడిచి వెళ్లడం వల్ల పరిశోధన, అభివృద్ధి (%=ఉ∂%) రంగాలు బలహీనపడుతున్నాయని నివేదిక హెచ్చరించింది.

ఈ "బ్రెయిన్ డ్రెయిన్"ను అరికట్టేందుకు జాతీయ విద్యా విధానం-2020లో భాగంగా "ఇంటర్నేషనలైజేషన్ ఎట్ హోమ్" కార్యక్రమానికి కేంద్రం ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా, ప్రపంచ స్థాయి విదేశీ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు అనుమతించడం, అలాగే ఐఐటీల వంటి భారత విద్యాసంస్థలు విదేశాల్లో క్యాంపస్‌లు తెరిచేలా ప్రోత్సహించడం వంటి చర్యలు చేపడుతున్నారు.



# రిటైర్మెంట్‌పై రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు



భారత మాజీ కెప్టెన్, ప్రపంచ నంబర్ 1 వన్డే బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ తన విమర్శకులకు తగిన సమాధానం ఇస్తూ బలమైన పునరాగమనం చేశాడు. 38 ఏళ్ల ముంబై క్రికెటర్ 2025లో భారతదేశం తరపున 14 వన్డేలు ఆడాడు, రెండు సెంచరీలు మరియు నాలుగు అర్ధ సెంచరీల సహాయంతో మొత్తం 650 పరుగులు చేశాడు. అక్టోబర్ 2025లో ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అతని అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన తర్వాత, అతను ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా కూడా ఎంపికయ్యాడు, రోహిత్ మొదటిసారి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు, అతని అంతర్జాతీయ కెరీర్ గురించి చాలా ప్రశ్నలు ఉన్నాయి. అతన్ని భారత వన్డే కెప్టెన్సీ నుండి తొలగించారు, ఇది రిటైర్మెంట్ గురించి ఊహాగానాలకు దారితీసింది. అయితే, రోహిత్ శర్మ తన చివరి సిరీస్‌లో ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును విజయపథంలో నడిపించాడు. అనేక విదేశీ పర్యటనలలో పరుగులు సాధించడంలో విఫలమైన తర్వాత, రోహిత్ శర్మ గురించి అన్ని వైపుల నుండి ప్రశ్నలు తలెత్తాయి. అతను మొదట ఆస్ట్రేలియాలో పరుగులు చేశాడు మరియు తరువాత దక్షిణాఫ్రికాతో జరిగిన స్వదేశీ సిరీస్‌లో రెండు అర్ధ సెంచరీలు సాధించి తన ఫామ్‌ను కొనసాగించాడు. ఈ వారం విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరపున రోహిత్ ఆడుతున్నట్లు కనిపిస్తుంది.ఆదివారం (డిసెంబర్ 21), అతను గురుగ్రామ్‌లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరయ్యాడు, అక్కడ అతను అంతర్జాతీయ క్రికెట్‌లో తన భవిష్యత్తు గురించి ఒక ముఖ్యమైన అప్‌డేట్ ఇచ్చాడు. రోహిత్ ప్రకారం, అతను వీలైనంత వరకు అగ్రస్థానంలో ఉండాలనుకుంటున్నాడు. అతను ఇలా అన్నాడు, "నా జీవితం కూడా అలాగే ఉండేదిటీ దీన్ని ప్రారంభించడం చాలా కష్టం. కానీ నేను విమానం ఎక్కిన తర్వాత, అది చేరుకున్న ఎత్తు ఇంకా తగ్గలేదు. అదే ముఖ్యమని నేను అనుకుంటున్నాను మరియు ఆ విమానం ఇంత త్వరగా ల్యాండ్ అవ్వాలని నేను కోరుకోవడం లేదు. నేను పైభాగంలో ఉండాలనుకుంటున్నాను." రోహిత్ ఇలా కొనసాగించాడు, "మనందరికీ తెలుసు, అందరూ ప్రయాణించారని నాకు ఖచ్చితంగా తెలుసు. అందుకే నేను విమానం ఉదాహరణను ఉపయోగించాను. విమానం 35,000-40,000 అడుగుల ఎత్తుకు చేరుకున్నప్పుడు, అది బాగా మరియు విశ్రాంతిగా అనిపిస్తుంది, మేము తింటాము మరియు నిద్రపోతాము. అదే జీవితం." మీరు వేగాన్ని పుంజుకున్న తర్వాత, అక్కడే ఉండటం ముఖ్యం, ఆపై ల్యాండింగ్ కూడా ముఖ్యం, కానీ మీరు ఎప్పుడు ల్యాండ్ కావాలనుకుంటున్నారో అది మీపై ఆధారపడి ఉంటుంది.



# ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్‌గా కేఎల్ రాహుల్!



ఐపీఎల్ అంటేనే సంచలనాలకు మారుపేరు. ముఖ్యంగా ఆటగాళ్ల బదిలీలు, కెప్టెన్ల మార్పులు నెటిజన్లలో ఎప్పుడూ ఆసక్తిని రేకెత్తిస్తాయి. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కూడా రాబోయే 2026 సీజన్ కోసం ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతేడాది కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షర్ పటేల్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించి, సీనియర్ ప్లేయర్ కేఎల్ రాహుల్‌ను కొత్త సారథిగా నియమించేందుకు యాజమాన్యం మొగ్గు చూపుతోంది. గత 2025 సీజన్‌లో రిషబ్ పంత్ స్థానంలో అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ పగ్గాలు దక్కాయి. అయితే, ఫ్రాంచైజీ ఆశించిన స్థాయిలో జట్టు ఫలితాలు రాలేదు. దీంతో పాటు, కేఎల్ రాహుల్ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటంతో, ఆయన నాయకత్వంలో జట్టును మరింత బలోపేతం చేయాలని ఢిల్లీ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గతంలో పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం ఉండటం అతనికి కలిసొచ్చే అంశం.కేఎల్ రాహుల్‌ను మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. వాస్తవానికి 2025 సీజన్ లోనే అతనికి కెప్టెన్సీ దక్కుతుందని భావించినప్పటికీ, అప్పట్లో వ్యక్తిగత కారణాల వల్ల లేదా యాజమాన్యం వ్యూహం వల్ల అక్షర్‌ను ఎంపిక చేశారు. అయితే, తాజా రిపోర్ట్స్ ప్రకారం, రాహుల్ కూడా కెప్టెన్సీ చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.అక్షర్ పటేల్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో అత్యంత కీలకమైన ఆటగాడు. గత ఐదు ఆరు ఏళ్లుగా అతను జట్టుకు ప్రధాన బలంగా ఉన్నాడు. కెప్టెన్సీ నుంచి తప్పించినప్పటికీ, ఒక కీలక ప్లేయర్‌గా అతను జట్టులోనే కొనసాగనున్నాడు. కెప్టెన్సీ ఒత్తిడి లేకుండా అక్షర్ కేవలం తన ఆల్‌రౌండ్ ప్రదర్శనపై దృష్టి పెడితే జట్టుకు మరింత ప్రయోజనం ఉంటుందని కోచింగ్ స్టాఫ్ భావిస్తున్నట్లు టాక్. ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. కేఎల్ రాహుల్ కెప్టెన్సీ పట్ల కొందరు హర్షం వ్యక్తం చేస్తుంటే, మరికొందరు మాత్రం అక్షర్ పటేల్‌కు మరికొంత కాలం అవకాశం ఇవ్వాల్సిందని అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా, ఢిల్లీ క్యాపిటల్స్ అధికారికంగా ఈ విషయంపై స్పందించాల్సి ఉంది. మరికొద్ది రోజుల్లోనే దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ తన తొలి ఐపీఎల్ టైటిల్ కల నెరవేర్చుకోవడానికి చేస్తున్న ఈ మార్పులు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి!

# విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి శుభ్‌మన్ గిల్



2026 టీ20 వరల్డ్?కప్?లో పాల్గొననున్న 15మందితో కూడిన భారత జట్టును బీసీసీఐ ఇటీవల ప్రకటించింది. అయితే ఈ జట్టులో టీమ్‌ఇండియా వైట్?బాల్ ఫార్మాట్ రెగ్యులర్ వైస్?కెప్టెన్ శుభ్?మన్ గిల్?కు చోటు దక్కలేదు. ఇక వరల్డ్?కప్ కోసం ప్రకటించిన జట్టుతోనే టీమ్‌ఇండియా 2026 జనవరి నెలలో న్యూజిలాండ్?తో టీ20 సిరీస్?లో ఆడనుంది. ఈ క్రమంలో గిల్? ఆటను చాలా రోజుల దాకా చూడడం కుదరదేమోనని అభిమానులు ఆందోళన చెందుతున్న వేళ అతడి ఫ్యాన్స్?కు కిక్కిచ్చే న్యూస్. గిల్ మరో రెండు రోజుల్లోనే బరిలో దిగనున్నాడు.భారత క్రికెటర్లు జాతీయ జట్టుకు ఆడని సమయంలో దేశవాళీలో ఏదైనా జట్టుకు ప్రాతినిధ్యం వహించాల్సిందేనని బీసీసీఐ ఇప్పటికే నిబంధన తీసుకొచ్చింది. దీంతో టీమ్‌ఇండియాకు ఆడని సమయంలో ప్లేయర్లు డొమెస్టిక్ క్రికెట్?లో బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలోనే గిల్? కూడా 2025-26 విజయ్ హజారే ట్రోఫీలో బరిలో దిగేందుకు సిద్ధమయ్యాడు. అతడు పంజాబ్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ మేరకు పంజాబ్ రీసెంట్?గా ప్రకటించిన జట్టులో గిల్?కు? చోటు దక్కింది.టీమ్‌ఇండియా తన తదుపరి వన్డే సిరీస్?ను వచ్చే నెల 11న ఆడనుంది. సొంతగడ్డపై న్యూజిలాండ్?తో మూడు మ్యాచ్?ల సిరీస్ ఉండనుంది. అయితే ఈ సిరీస్? కంటే మూడు రోజుల ముందే (జనవరి 08) లీగ్ మ్యాచ్?లు ముగుస్తాయి. దీంతో టీమ్‌ఇండియా స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా ఈ టోర్నీలో ఆడనున్నారు. రోహిత్ ముంబయికి ప్రాతినిధ్యం వహించనుండగా, విరాట్ దిల్లీ జట్టుకు ఆడనున్నాడు. వీళ్లతోపాటు దాదాపు భారత క్రికెటర్లంతా ఈ టోర్నీలో పాల్గొనే ఛాన్స్ ఉంది.2026 జనవరి 11న న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. అయితే టీ20లకు ఎంపికకాకపోయినా, వన్డే సిరీస్?కు మాత్రం టీమ్‌ఇండియాకు శుభ్?మన్ గిల్ నాయకత్వం వహించనున్నాడు. ఈ సిరీస్?లో కివీస్??తో భారత్ మూడు మ్యాచ్?ల సిరీస్? ఆడనుంది.

పంజాబ్ విజయ్ హజారే ట్రోఫీ జట్టు:
శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్షదీప్ సింగ్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), హర్నూర్ పన్ను, అన్‌మోల్‌ప్రీత్ సింగ్, ఉదయ్ సహారన్, నమన్ ధీర్, సలీల్ అరోరా (వికెట్ కీపర్), సన్వీర్ సింగ్, రమణదీప్ సింగ్,

# కేకేఆర్ పెట్టిన ప్రతి పైసాకు న్యాయం చేసిన ముస్తఫిజుర్..



ఐపీఎల్ 2026 వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసిన బంగ్లాదేశ్ స్టార్ పేసర్ ముస్తఫిజుర్ రెహమాన్ తన సత్తా ఏంటో మరోసారి నిరూపించుకున్నాడు. డిసెంబర్ 16న జరిగిన వేలంలో ఊహించని రేటు దక్కించుకున్న ఈ కట్టర్ మాస్టర్, సరిగ్గా ఐదు రోజుల తర్వాత (డిసెంబర్ 21న) మైదానంలో నిప్పులు చెరిగే బంతులతో చెలరేగిపోయాడు. యూఏఈ వేదికగా జరుగుతున్న ఐఎల్టీ20 టోర్నీలో దుబాయ్ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్న ముస్తఫిజుర్, కేవలం 23 బంతుల్లోనే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసి తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ముస్తఫిజుర్ తన బేస్ ప్రైస్‌ను రూ. 2 కోట్లుగా నిర్ణయించుకోగా, వేలంలో కేకేఆర్ అతడిని ఏకంగా రూ.9.20 కోట్లకు దక్కించుకుంది. అంటే తను ఆశించిన దానికంటే దాదాపు 5 రెట్లు ఎక్కువ ధర లభించింది. ఈ భారీ ధరపై కొందరు విమర్శలు చేసినప్పటికీ, అబుదాబిలో గల్ఫ్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముస్తఫిజుర్ తన స్పెల్‌తో వారందరికీ సమాధానం చెప్పాడు. 3.5 ఓవర్లలో (23 బంతులు) కేవలం 34 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా గల్ఫ్ జెయింట్స్ కెప్టెన్ జేమ్స్ విన్స్, అజ్మతుల్లా ఒమర్జాయ్ వంటి సెట్ అయిన బ్యాటర్లను అవుట్ చేసి ప్రత్యర్థిని 156 పరుగులకే కట్టడి చేశాడు. ఈ మ్యాచ్‌లో దుబాయ్ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించగా, ముస్తఫిజుర్ తన అద్భుత ప్రదర్శనకు గానూ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. ముస్తఫిజుర్ వేసే స్లోయర్ కట్టర్లు, డెత్ ఓవర్లలో వేరియేషన్లే అతడికి ఇంతటి డిమాండ్ తెచ్చిపెట్టాయి. వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) కూడా ఇతడి కోసం గట్టిగా పోటీ పడినప్పటికీ, కేకేఆర్ పట్టుబట్టి మరీ భారీ ధర చెల్లించి సొంతం చేసుకుంది. ఐపీఎల్ ప్రారంభానికి ముందే ముస్తఫిజుర్ ఇలాంటి భీభత్సమైన ఫామ్‌లో ఉండటం కేకేఆర్ అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

# సూర్యవంశీ కంటే వేగంగా సమీర్ మిన్హాస్ బ్యాటింగ్



2025 అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాక్ తలపడ్డాయి. దురదృష్టవశాత్తూ భారత యువ ఆటగాళ్లకు తుది మెట్టుపై నిరాశ తప్పలేదు. ఫైనల్లో తన అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్థాన్ యువ సంచలనం సమీర్ మిన్హాస్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్‌లో 177 పరుగులు చేసిన సమీర్ మిన్హాస్, భారత్‌తో జరిగిన ఫైనల్‌లో సైతం 172 పరుగులతో అదరగొట్టాడు. దీంతో క్రికెట్ అభిమానులు పాక్ యువ సంచలనం సమీర్ మిన్హాస్ గురించి సెర్చ్ చేస్తున్నారు. ఈ పాకిస్థాన్ యువ బ్యాటర్ గురించి పూర్తి వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. 2025 అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో సమీర్ మిన్హాస్ కేవలం 113 బంతుల్లోనే 172 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని బ్యాట్ నుండి 17 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. సమీర్ బ్యాటింగ్‌తో పాకిస్థాన్ ఫైనల్‌లో 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 347 పరుగులు చేసి భారత్‌కు బిగ్ టార్గెట్ ఇచ్చింది. కీలకమైన ఆసియా కప్ ఫైనల్‌లో సమీర్ కేవలం 71 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు.టోర్నీలో ఇంతకుముందు, ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ సమీర్ మిన్హాస్ 2025 అండర్-19 ఆసియా కప్‌లో మలేషియాతో జరిగిన తొలి మ్యాచ్‌లో 177 పరుగుల చారిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడాడు. అప్పుడు సమీర్ సెంచరీ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. సమీర్ ప్రస్తుతం 2025 అండర్-19 ఆసియా కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ఉన్నాడు. భారత్‌తో జరిగిన ఫైనల్‌కు ముందు, బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో సమీర్ మిన్హాస్ 69 పరుగులతో అజేయంగా నిలిచాడు. పాక్ యంగ్ బ్యాటర్ సమీర్ మిన్హాస్ పెద్దన్న అరాఫత్ మిన్హాస్ కూడా క్రికెటరే. అరాఫత్ మిన్హాస్ పాకిస్థాన్ తరపున నాలుగు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. గత సంవత్సరం అరాఫత్ మిన్హాస్ పాకిస్థాన్ తరపున అండర్-19 ప్రపంచ కప్‌లో ఆడాడు. అయితే, సమీర్ మిన్హాస్ వయస్సు 19 సంవత్సరాలు కాగా, డిసెంబర్ 2, 2006న పాకిస్థాన్‌లోని ముల్తాన్‌లో జన్మించాడు. సమీర్ ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా తన బ్యాటింగ్‌తో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. త్వరలోనే అతను అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశాలు దక్కించుకుంటాని సీనియర్ క్రికెటర్లు, పాక్ మాజీలు చెబుతున్నారు. సమీర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు లెగ్ బ్రేక్ బౌలింగ్ కూడా చేస్తాడు. అది జట్టుకు అదనపు పార్ట్ టైమ్ బౌలర్ కొరతను తీర్చుతుంది.

# జాకబ్ డఫీ అదిరే ప్రదర్శన

## సర్ రిచర్డ్ హాడ్లీ 40 ఏళ్ల రికార్డ్ బ్రేక్

## వెస్టిండీస్‌పై న్యూజిలాండ్ గ్రాండ్ విక్టరీ



2026 ఐపీఎల్ మినీ వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు అమ్ముడైన న్యూజిలాండ్ పేసర్ జాకబ్ డఫీ తాజాగా వెస్టిండీస్?తో టెస్టు సిరీస్?లో అదిరే ప్రదర్శన చేశాడు. తాజాగా ముగిసిన మూడో టెస్టులోనూ రెండు ఇన్నింగ్స్?ల్లో కలిపి 9 వికెట్లు దక్కించుకున్నాడు. దీంతో మూడు మ్యాచ్?ల టెస్టు సిరీస్?లో 15.43 యావరేజ్?తో ఏకంగా 23 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ఇందులో మూడుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. దీంతో డఫీకి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. ఈ క్రమంలోనే అతడు 40ఏళ్ల రికార్డ్?ను బద్దలు కొట్టాడు. తాజా సిరీస్?తో కలిపి ఈ ఏడాది డఫీ మొత్తం 39 ఇన్నింగ్స్?ల్లో 17.11 యావరేజ్?తో 81 వికెట్లు నేలకూల్చాడు. దీంతో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సర్ రిచర్డ్ హాడ్లీ 40ఏళ్ల రికార్డును డఫీ బద్దలు కొట్టాడు. ఈ క్రమంలోనే ఓ క్యాలెండర్ ఇయర్?లో ఇంటర్నేషనల్ క్రికెట్?లో అత్యధిక వికెట్లు నేలకూల్చిన కివీస్ బౌలర్?గా డఫీ రికార్డు సృష్టించాడు. రిచర్డ్ హాడ్లీ 1985వ సంవత్సరంలో 29 ఇన్నింగ్స్?లో 79 వికెట్లు తీసి ఈ రికార్డ్ నెలకొల్పాడు. గత 40ఏళ్లుగా ఈ రికార్డ్ హాడ్లీ పేరిటే ఉంది. అయితే ఈ మ్యాచ్?తో డఫీ ఆ రికార్డ్?ను అధిగమించాడు. ఇటీవల అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో ఆర్సీబీ జాకబ్ డఫీని కొనుగోలు చేసింది. అతడిని ఆర్సీబీ ఫ్రాంచైజీ రూ.2 కోట్ల బేస్?ప్రైజ్?కు దక్కించుకుంది. ఇక తాజా సిరీస్?లో అతడు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక ప్రస్తుతం భీకర ఫామ్?లో ఉన్న డఫీని ఆర్సీబీ కూడా తొలి మ్యాచ్ నుంచే బరిలోకి దించే అవకాశం ఉంది. ఇదే రేంజ్?లో ఐపీఎల్?లోనూ వికెట్లు పడగొడితే డఫీకి వరల్డ్? క్రికెట్?లో మరింత క్రేజ్ రావడం పక్కా! అయితే ఈ మ్యాచ్?లో కివీల్ ఓపెనర్లు టామ్ లేథమ్, డేవన్ కాన్వే అదిరే ప్రదర్శన చేశారు. రెండు ఇన్నింగ్స్?ల్లోనూ ఈ ఇద్దరూ రెండేసి సెంచరీలతో మోత మోగించారు. దీంతో టెస్టు క్రికెట్ చరిత్రలో రెండు ఇన్నింగ్స్‌లలో రెండేసి సెంచరీలు సాధించిన మొదటి ఓపెనింగ్ జోడీగా కాన్వే కాన్వే- టామ్ లేథమ్ చరిత్ర సృష్టించారు. ఈ మ్యాచ్?లో కాన్వే వరుసగా 227 పరుగులు, 100 పరుగులు చేయగా, టామ్ లేథమ్ 137 పరుగులు, 101 పరుగులు నమోదు చేశాడు.కాగా, సొంగడ్డపై వెస్టిండీస్?తో టెస్టు సిరీస్?ను న్యూజిలాండ్ కైవసం చేసుకుంది. తాజాగా జరిగిన మూడో టెస్టులో విండీస్?పై కివీస్? 323 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. దీంతో 2-0 తేడాతో సిరీస్?ను దక్కించుకుంది. ఈ మ్యాచ్?లో బ్యాటింగ్?లో టామ్ లాథమ్, డేవన్ కాన్వే సెంచరీలతో రాణించగా, డఫీ బౌలింగ్?లో అదిరే ప్రదర్శన చేయడం వల్ల కివీస్ భారీ విక్టరీ కొట్టింది.తాజా సిరీస్? విజయంతో 2027 వరల్డ్ టెస్టు? ఛాంపియన్?షిప్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ రెండో స్థానానికి చేరుకుంది. ఈ సైకిల్?లో ఇప్పటిదాకా మూడు మ్యాచ్?లు ఆడిన కివీస్ రెండింట్లో విజయం సాధించింది. ఒక టెస్టు డ్రా చేసుకుంది. దీంతో 77.78 పాయింట్ పర్సెంటేజీతో రెండో స్థానంలో కొనసాగుతోంది. టాప్?లో ఆస్ట్రేలియా ఆరు మ్యాచ్?లకు ఆరు విజయాలతో 100శాతం పాయింట్ పర్సెంటేజీతో ఉంది. ఈ పట్టికలో భారత్ 48.15 పాయింట్ పర్సెంటేజీతో ఆరో స్థానంలో కొనసాగుతోంది.

# ఒక్కొక్కరికి కోటి నజరానా ప్రకటించిన పాకిస్థాన్ ప్రధాని!




అండర్ 19 ఆసియా కప్ 2025లో విజేతగా నిలిచిన పాకిస్థాన్ కుర్రాళ్లపై ఆ దేశ ప్రధాని కనక వర్షం కురిపించాడు. విజేతగా నిలిచిన పాకిస్థాన్ అండర్ 19 కుర్రాళ్లకు ఒక్కొక్కరికి కోటి పాకిస్థాన్ రూపాయాలను నజరానాగా ప్రకటించాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 191 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ అండర్ 19 టీమ్ నిర్ణీ 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగుల భారీ స్కోర్ చేసింది. సమీర్ మిన్హాస్(113 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లతో 172) భారీ శతకంతో రాణించాడు.అనంతరం భారత్ అండర్ 19 టీమ్ 26.2 ఓవర్లలో 156 పరుగులకు ఆలౌటైంది. అలీ రాజా(4/42) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సయ్యమ్(2/38), అబ్దుల్ సుభమ్(2/29), హుజైఫా అషాన్(2/12) రెండు వికెట్లు పడగొట్టాడు.తమ కుర్రాళ్ల ప్రదర్శనను కొనియాడిన పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ ఒక్కో ప్లేయర్‌కు కోటి రూపాయాలు బహుమతిగా అందజేస్తామని తెలిపాడు. భారత కరెన్సీ ప్రకారం రూ.32 లక్షలు. ఈ విషయాన్ని పాకిస్థాన్ అండర్ 19 టీమ్ హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్ మీడియాకు తెలియజేశాడు. పాకిస్థాన్ అండర్ 19 టీమ్ ఇస్లామాబాద్‌లో ప్రధానిని కలిసిన సందర్భంగా ఈ నజరానా ప్రకటించారని తెలిపాడు.




## ఫన్నీగా శర్వానంద్ కొత్త మూవీ టీజర్

గత కొన్నేళ్లుగా సరైన హిట్ అనేదే లేక ఇబ్బంది పడుతున్న తెలుగు హీరో శర్వానంద్.. ల్యాంగ్ గ్యాప్ తర్వాత ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. 'నారీ నారీ నడుమ మురారి' పేరుతో తీసిన సినిమా.. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలోకి రానుంది. తాజాగా టీజర్ రిలీజ్ చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులో శర్వా సరసన సంయుక్త, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకుడు. అనిల్ సుంకర నిర్మించారు. టీజర్ చూస్తుంటే కామెడీ బాగానే ఉంది. విజువల్స్, మ్యూజిక్ కూడా ఆకట్టుకునేలా అనిపించాయి. కాకపోతే సంయుక్త, నరేశ్, సునీల్ డబ్బింగ్ ఏదో తేడాగా అనిపించింది. ఆఫీస్‌లో ఓ అమ్మాయిని ప్రేమించిన హీరో, హీరోయిన్‌తో పెళ్లికి సిద్ధమవుతాడు. కానీ ఇతడి టీమ్ లీడర్‌గా మరో హీరోయిన్ వస్తుంది. ఈమెకి హీరోకి గతంలో లవ్ స్టోరీ ఉంటుంది. మరి ఇద్దరు హీరోయిన్లలో హీరో ఎవరిని పెళ్లి చేసుకున్నాడనేదే స్టోరీలా అనిపిస్తుంది. సంక్రాంతి బరిలో దీనితో పాటు చాలా సినిమాలు ఉన్నాయి. జనవరి 9న ప్రభాస్ 'రాజాసాబ్' రానుంది. ఇదే రోజున తమిళ డబ్బింగ్ మూవీ 'జననాయగణ్' పోటీలో ఉంది. 10వ తేదీన మరో తమిళ డబ్బింగ్ సినిమా 'పరాశక్తి' విడుదల కానుంది. 12వ తేదీన 'చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు', 13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' రిలీజ్ కానున్నాయి. మరి వీటితో పోటీపడి శర్వా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాడో చూడాలి?

## అగ్రెసివ్‌గా రష్మిక మందన్నా.. మైసా ఫస్ట్ గ్లింప్స్ వచ్చేస్తుంది




కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో ఞుఙఅఉతీఖ౹ాబశ్రీశ్రీవ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. కేరళలోని అథిరప్పిల్లీలో షూటింగ్ షురూ అయినట్టు ఇప్పటికే మేకర్స్ అప్‌డేట్ అందించారు.

## ప్రభాస్ సలార్ మేనియాకు రెండేళ్లు..

### సీక్వెల్ కోసం వెయిటింగ్ ఇక్కడ!

బాహుబలి ఫ్రాంచైజీ తర్వాత ప్రభాస్ కెరీర్‌లోవన్ ఆఫ్ ది బెస్ట్ యాక్షన్ థ్రిల్లర్‌గా నిలిచే చిత్రం సలార్ కేజీఎఫ్ ఫేం డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ మూవీ ఫ్రాంచైజీగా వస్తున్న విషయం తెలిసిందే. 2023 డిసెంబర్ 22న థియేటర్లలో విడుదలైన బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. మరోవైపు సలార్ ఓటీటీ ప్లాట్‌ఫాంలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కాగా సలార్ మేనియా మొదలై నేటితో రెండేళ్లు పూర్తయింది. సలార్ 2 నా బెస్ట్ వర్క్‌లో ఒకటిగా నిలుస్తుందని ఓ ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ చెప్పడంతో.. పార్ట్ 2పై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. నేటికి అన్‌స్టాపబుల్‌గా మూవీ లవర్స్‌లో సలార్ స్పిరిట్ కొనసాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సలార్ 2 (శౌర్యాంగపర్వం) వార్ త్వరలోనే మొదలు కానుందని వార్తలు వస్తుండగా.. సలార్ 2 సీక్వెల్ అప్‌డేట్ కోసం వెయిటింగ్ ఇక్కడ.. క్లారిటీ ఇవ్వండి అంటూ మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు నెట్టింట కామెంట్స్ పెడుతున్నారు. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందనే దానిపై మాత్రం మేకర్స్ ఇప్పటిదాకా ఏం హింట్ ఇవ్వకుండాసైలెన్స్‌ను మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. మరి సలార్ రెండేళ్లు పూర్తయిన సందర్భంగానైనా సీక్వెల్‌పై ఏదైనా ప్రకటన చేస్తారేమో చూడాలి. సలార్ హిందీ వెర్షన్ టెలివిజన్ ప్రీమియర్- 2024 జాబితాలో 30 మిలియన్లకుపైగా వ్యూయర్స్‌తో టాప్ 3 స్థానంలో నిలిచింది. మరోవైపు డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో గత ఎనిమిది నెలల నుంచి టాప్ 10లో ట్రెండింగ్‌లో నిలిచింది. సలార్ మరోవైపు 2024 జులై 5న జపనీస్ భాషలో విడుదలైంది. సలార్ జపనీస్ వెర్షన్ ఎబశ్రీబ జీఖజూఖఅ లో స్ట్రీమింగ్ అవుతోంది. సలార్‌లో శృతిహాసన్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించగాఃడ జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ , బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో పోషించారు. హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ తెరకెక్కించారు.




## అప్పుడే అజయ్‌దేవ్‌గన్ దృశ్యం 3 హిందీ రిలీజ్ డేట్ లాక్

మాలీవుడ్‌లో తెరకెక్కి పలు భాషల్లో విడుదలై టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఫ్రాంచైజీ దృశ్యం మలయాళంలో క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన ఈ మూవీకి జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించాడు. ఈ ఫ్రాంచైజీలో దృశ్యం 3 కూడా వస్తోన్న విషయం తెలిసిందే. మోహన్ లాల్ మీనా లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న దృశ్యం 3 షూటింగ్ కూడా పూర్తి చేసుకుంది. కాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాకముందే.. దృశ్యం 3 హిందీ వెర్షన్‌పై అదిరిపోయే అప్‌డేట్ అందించారు మేకర్స్. అజయ్ దేవ్‌గన్, శ్రియా శరణ్ కాంబోలో వస్తోన్న మూడో పార్టు రిలీజ్ డేట్‌ను ఎవరూ ఊహించని విధంగా లాక్ చేశారు మేకర్స్. దృశ్యం 3ను 2026 అక్టోబర్ 2న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం హిందీ వెర్షన్ షూటింగ్ కొనసాగుతుంది. ఈ మూవీలో టబు, రజత్ కపూర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అభిషేక్ పాఠక్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని స్టార్ స్టూడియోస్ సమర్పణలో పనోరమ స్టూడియోస్ సమర్పిస్తోంది. కాగా దృశ్యం 3 ఒరిజినల్ వెర్షన్ థియాట్రికల్, డిజిటల్ రైట్స్ కలిపి ఏకంగా రూ.350 కోట్లు పలికాయని మాలీవుడ్ సర్కిల్‌లో ఓ వార్త ఇప్పటికే హల్ చల్ చేస్తోంది. జార్జ్‌కుట్టీ (మోహన్ లాల్ పాత్ర) ఫ్యామిలీ చుట్టూ తిరిగే కథతో తెరకెక్కిన దశ్యం ఫ్రాంచైజీలో వచ్చిన రెండు పార్టులు ఇప్పటికే బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని తెరకెక్కిస్తోంది.









## 'కాంచన 4'లో కొత్త అందం.. చాన్స్ ఇచ్చిన రాఘవ లారెన్స్

సౌతిండియా నుంచి వచ్చి దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్న నటి మీరా రాజ్. ఆమె తాజాగా నటించిన చిత్రం 'సన్ ఆఫ్' ఇప్పటికే మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు భారీ రెస్పాన్ వస్తోంది. ఈ మూవీలో మీరా చేసిన తన పాత్రకు.. ఆమె స్వయంగా తెలుగులో డబ్బింగ్ చెప్పింది. ఉత్తర భారతీయురాలైనా, స్వచ్ఛమైన తెలుగు ఉచ్చారణతో డైలాగులు చెప్పి ఫ్యాన్స్‌ను ఆశ్చర్యపరిచింది. తాజాగా ఈ బ్యూటీ మరో క్రేజీ ఆఫర్ కొట్టేసింది. పాన్ ఇండియా చిత్రం కాంచన 4లో కీలక పాత్రలో నటించబోతోంది. ఈ మూవీలో పూజా హెగ్డే, రాఘవ లారెన్స్, నోరా ఫతేహి లాంటి స్టార్ నటీనటులతో కలిసి నటించడం మీరా రాజ్‌కు బిగ్ ఛాన్స్‌గా చెప్పుకోవచ్చు. ఈ మూవీ డైరెక్టర్ రాఘవ లారెన్స్‌పై మీరా రాజ్‌కు అపారమైన గౌరవం ఉంది."నా మీద నమ్మకం ఉంచి ఈ పాత్ర ఇచ్చినందుకు లారెన్స్ గారికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఆయన నుంచి నాకు ఎప్పుడూ పూర్తి సపోర్ట్ లభిస్తోంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నా శక్తినంతా పెట్టి పనిచేస్తున్నాను" అని మీరా భావోద్వేగంగా చెప్పింది. ఇంకో విశేషం ఏమిటంటే.. ఈ చిత్రంలో తన పాత్రను మరింత సహజంగా మలచుకోవడానికి మీరా ప్రస్తుతం తమిళ భాషను కూడా నేర్చుకుంటోంది. పాత్ర కోసం కొత్త భాషను నేర్చుకోవడమే కాకుండా, సంస్కృతి, మేనరిజమ్స్‌ను అర్థం చేసుకునే ప్రయత్నం చేయడం ఆమె ప్రొఫెషనలిజానికి నిదర్శనం. ఇప్పుడున్న స్పీడ్ చూస్తుంటే రాబోయే రోజుల్లో సౌత్ స్క్రీన్‌పై మీరా రాజ్ స్టార్ హీరోయిన్‌గా ఎదగడం ఖాయంగా కనిపిస్తోంది.

## రిలీజ్‌కు ముందే ఛాంపియన్ రికార్డ్.. భారీ ధరకు ఓటీటీ డీల్.!

శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ చిత్రం ఛాంపియన్. బ్రిటీష్ కాలంలో జరిగిన బైరాన్‌పల్లి గ్రామంలో జరిగిన ఘటన నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారు. ఇటీవలే ట్రైలర్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌లో అంచనాలు పెంచేసింది. ఈ మూవీ ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ట్రైలర్ రిలీజ్ తర్వాత ఈ మూవీపై బజ్ మరింత పెరిగింది. రిలీజ్‌కు ముందే ఈ సినిమా ఓటీటీ రైట్స్ భారీ ధరకు అమ్ముడైనట్లు తెలుస్తోంది. దాదాపు రూ.45 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. ఈ సినిమా ఓటీటీ హక్కులు దాదాపు రూ.16 కోట్లకు డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. పెద్ద స్టార్స్ లేకపోయినా ఈ రేంజ్‌లో డీల్ సెట్ చేశారంటే మూమూలు విషయం కాదు. ఇప్పటికే రోషన్ మరో సినిమాకు రెడీ అయిపోయినట్లు టాక్ వినిపిస్తోంది. కాగా.. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించారు. ఈ మూవీని వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్ బ్యానర్లపై నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా ఈ నెల 25న విడుదల కానుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com